



తెలుగుదేశం
పార్టీ


# తెలంగాణ
# మేనిఫెస్టో 2014

/TDP.Official /NCBN



తెలుగుదేశం పార్టీ

ఆత్మగౌరవ నినాదానికి ఆద్యుడివి... మా గుండెల్లో కొలువైన దైవానివి





తెలుగుదేశం పార్టీ

# విషయసూచిక


| అంశం | పేజి |
|---|---|


- నవ తెలంగాణాను నిర్మిద్దాం ........ 9
- వ్యవసాయం - నీటిపారుదల - విద్యుత్ రంగాలు ........ 13
- మహిళా సాధికారత - భద్రత ........ 17
- యువత - ఉద్యోగం - ఉపాధి ........ 19
- సంక్షేమం - గృహనిర్మాణం ........ 21
- విద్య - వైద్యం ........ 36
- పారిశ్రామిక రంగం - మౌలిక వసతుల అభివృద్ధి - భూకేటాయింపు విధానం ........ 39
- శాంతి భద్రతలు ........ 42
- అవినీతి నిర్మూలన - సుపరిపాలన - ఆర్థిక, పరిపాలనా సంస్కరణలు ........ 43
- ధరల నియంత్రణ - ప్రజాపంపిణీ వ్యవస్థ - పన్నుల విధానం ........ 44
- స్థానిక సంస్థలు - త్రాగునీరు - డ్రైనేజి - పరిశుభ్రత - పర్యావరణ పరిరక్షణ ........ 45
- పేదరిక నిర్మూలన - స్వయం సహాయక సంఘాలు ........ 48
- పర్యాటకం - తెలుగు భాష - సాంస్కృతిక రంగం అభివృద్ధి ........ 49
- జాతీయ, అంతర్జాతీయ విధానం ........ 50


సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు

# సామాజిక తెలంగాణను సాధిద్దాం-
# నవతెలంగాణను నిర్మిద్దాం

## ఆప్తులైన సోదర సోదరీమణులకు,
## నమస్కారములు.



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఒక గొప్ప చరిత్ర. దుష్ట కాంగ్రెస్‌ను తెలుగునాట మట్టుపెట్టేందుకు పుట్టిన కారణజన్ముడు ఎన్.టి.ఆర్. అప్రతిహతంగా ఉన్న కాంగ్రెస్‌పార్టీని కూకటివేళ్ళతో పెకలించి ప్రతిపక్షస్థాయి కూడా లేకుండా చేసి తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన పార్టీ తెలుగుదేశంపార్టీ. నేను 9 సంవత్సరాలపాటు అహోరాత్రులు శ్రమించి, తెలుగువారి అభివృద్ధిని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాను. తెలుగు కీర్తిని ఖండాంతరాలకు వ్యాపింపజేసే మహత్తర అవకాశాన్ని తెలుగు ప్రజలు నాకు ఇచ్చారు. అందుకు మీ అందరికీ ఆజన్మాంతం నేను కృతజ్ఞుడను.

2014 సాధారణ ఎన్నికలు జరుగుతున్న ఈ తరుణంలో తెలంగాణ ప్రజలందరికీ, ఓటరు మహాశయులకు, ముఖ్యంగా మొదటిసారి తెలంగాణలో ఓటుహక్కు పొంది ఎన్నికల్లో పాల్గొంటున్న యువ సోదర సోదరీమణులు 2014 ఏప్రిల్ 30వ తేదీ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక విశిష్టమైన రోజని గుర్తించాలి. ఆరోజు మీరు తెలుగుదేశంపార్టీ పక్షంగా తీసుకునే నిర్ణయం సామాజిక తెలంగాణకు, నవతెలంగాణకు బీజం వేస్తుంది. మన బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుంది.

2004 సాధారణ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ గత 10 ఏళ్లుగా కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉండి, తెలంగాణ అంశాన్ని నాన్చి, వందలాది మంది విద్యార్థులు, ఉద్యమకారుల ఆత్మహత్యలకు కారణమయింది. విధిలేని పరిస్థితుల్లో ఎట్టకేలకు 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చినా, విభజన బిల్లులో తెలంగాణ ప్రజలకు అన్యాయం చేసింది. తెలంగాణ రైతాంగం భవిష్యత్‌లో తీవ్ర విద్యుత్ కోతలు, సాగునీటి పంపిణీ సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ సమస్యలు జటిలమైనవి. వాటిని అధిగమించి, పురోగమించడానికి చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వం అవసరం. అలాంటి ప్రభుత్వం ఏర్పాటు చేయగల పార్టీ ఒక్క తెలుగుదేశమేనని మీకందరికీ తెలుసు. తెలంగాణ సాధనలో చూపించిన స్ఫూర్తితో పనిచేసి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోని మేటి ఆర్థిక శక్తిగా మార్చుకుందాం. హైదరాబాద్ నుండి వచ్చే ఆదాయాన్ని సహజవనరులను, మానవ వనరులను వినియోగించి ఒక గొప్ప రాష్ట్రంగా మలచుకోవాలి. హైదరాబాద్‌కు పూర్వపు వైభవాన్ని సమకూర్చి బ్రాండ్ ఇమేజ్‌ను పెంచి, పెట్టుబడులకు కేంద్రంగా, విద్యా, ఆరోగ్య కేంద్రంగా నెలకొల్పి సుందరమైన మెట్రోపాలిటన్ మహానగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుదాం. నవ తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని నా ఆకాంక్ష.

ఆ దిశలో తెలుగుదేశం పార్టీ మీముందు ఒక వినూత్నమైన అభివృద్ధిపథాన్ని మేనిఫెస్టో రూపంలో ప్రవేశపెడుతున్నది. ఇది మనందరికీ దశ, దిశ చూపించే ఒక పవిత్ర పత్రంగా నేను భావిస్తున్నాను. నిపుణులతో సంప్రదించి మాకున్న అపారమైన పరిపాలనానుభవాన్ని జోడించి కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రజల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసే సాధనంగా

ఈ మేనిఫెస్టోను రూపొందించాం. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల గుండె చప్పుళ్ళకు ప్రతిస్పందనగా సరికొత్త రాష్ట్రాన్ని ప్రపంచపటంలో ఆవిష్కరించి ఒక ఆదర్శ రాష్ట్రంగా తీర్చి దిద్దాలని నా తపన. యువతీ యువకులకు ఉపాధి కల్పించే దిశగాను, పేదరికాన్ని సమూలంగా నిర్మూలించే సాధనంగాను, ప్రతి పౌరుడికి, ప్రత్యేకంగా మహిళలకు భద్రత కల్పించే రక్షణ కవచంగాను అన్నివర్గాల ప్రజలకు సుపరిపాలన అందించే కల్పతరువుగా ఈ మేనిఫెస్టో తయారుచేశాం.

దేశ చరిత్రలో 29వ రాష్ట్రంగా ఏర్పాటవుతున్న తెలంగాణ రాష్ట్రాన్ని సామాజిక తెలంగాణగా మలుచుకోవడం మనందరి కర్తవ్యం. కొత్త రాష్ట్రం ఏర్పాటులో తీసుకొనవలసిన ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో రైతులు విద్యుత్ కోతలతో తీవ్రంగా నష్టపోయే పెను ప్రమాదం పొంచి ఉంది. అందుకే తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ అదనపు విద్యుత్ ఉత్పత్తిని సాధిస్తాం. 4 వేల మెగావాట్లతో నిర్మించ ప్రతిపాదించిన ఎన్టీపీసీ విద్యుత్ ఉత్పత్తి కేంద్ర పనులు వెంటనే ప్రారంభింపజేసే బాధ్యతను తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుంది. అతి తక్కువ సమయంలోనే దానిని పూర్తి చేసి 4 వేల మెగావాట్ల ఉత్పత్తిని సాధిస్తాం. ఉమ్మడి రాష్ట్రంలోనే విద్యుత్ కోతల వల్ల హైదరాబాద్‌లో వేలాది పరిశ్రమలు మూతపడి లక్షలాది మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారు. మూతపడ్డ పరిశ్రమలు తెరిపించాలంటే సరిపడా విద్యుత్ ఉత్పత్తి చేసి, రాష్ట్రాన్ని స్వయంసమృద్ధి దశకు తీసుకువెళ్ళేందుకు  తెలుగుదేశం పార్టీ అన్ని చర్యలు తీసుకుంటుంది.

తొమ్మిదేళ్ళ పాలనలో సైబరాబాద్ నగరాన్ని సృష్టించిన చరిత్ర తెలుగుదేశం ప్రభుత్వానిది. హైదరాబాద్ నగరాన్ని దేశంలో అత్యాధునిక వనరులు, సౌకర్యాలు కలిగిన మహా నగరంగా తీర్చిదిద్ది ప్రపంచ పటంలో ప్రముఖ స్థానాన్ని కల్పించిన ఘనత తెలుగుదేశానిది. తెలుగుదేశం ప్రభుత్వం అనుసరించే అభివృద్ధి పంథా వల్ల పెరిగే తెలంగాణ ఆదాయాన్ని సక్రమ మార్గంలో సరైన ప్రాధాన్యతలు నిర్ణయించి అభివృద్ధిని మారుమూల ప్రాంతాలకు విస్తరింపచేసే బాధ్యతను తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుంది.

తరతరాలుగా పెత్తందారీ వ్యవస్థతో సామాజికంగా అణగద్రొక్కబడి ఆర్థిక, రాజకీయరంగాలలో ఎదుగుబొదుగు లేకుండా ఉన్న బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి, రాజకీయ సాధికారతకు తెలుగుదేశం పార్టీ కంకణం కట్టుకున్నది. గతంలో పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి, మండల వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రభుత్వాన్ని ప్రజలకు దగ్గరగా తీసుకొచ్చింది మా పార్టీ. ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి పీఠాన్ని వెనుకబడిన వర్గాల వారికి ప్రతిపాదించి బలహీన వర్గాల సాధికారతకు గట్టి పునాది వేయాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. షెడ్యూల్డ్ తెగలకు, షెడ్యూల్డ్ కులాలకు, మైనారిటీలకు రాజకీయ ప్రాధాన్యతను కల్పిస్తూ ప్రభుత్వంలోని ఇతర ముఖ్యమైన పదవులతో గౌరవిస్తాం. వెనుకబడిన వర్గాలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు కులవృత్తికారులకు ఆధునిక, సాంకేతిక పరికరాలు అందజేసి, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే కార్యక్రమాలు చేపడతాం. వ్యవసాయంపై ఆధారపడిన అన్ని జిల్లాల్లో నీటిపారుదల సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం. అసంపూర్తిగా ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు పూర్తి చేస్తాం.

రాబోయే ఐదేళ్ళలో ఇంటికొక ఉద్యోగం/ఉపాధి యువతరానికి అందించాలని నా ఆకాంక్ష. వీటితో పాటుగా ఇదివరకే నేను ప్రకటించిన హామీలన్నింటిని మీముందుంచి ఆ హామీల అమలుకు చిత్తశుద్ధితో కృషిచేస్తానని మనవి చేస్తున్నాను. ఈ మేనిఫెస్టోలో కొన్ని ముఖ్యాంశాలివి :

1) వ్యవసాయ రుణాల మాఫీ  – 9 గంటల ఉచిత విద్యుత్ – ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం – వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల అభివృద్ధి – సౌరవిద్యుత్ పరికరాల కొరకు 75% సబ్సిడీ – రూ.5 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి – ప్రకృతి వైపరీత్యాలు, పంట నష్ట నివారణకు  రైతువారీగా ఇన్స్యూరెన్స్.

2) డ్వాక్రా రుణాల మాఫీ – బెల్టుషాపుల రద్దు – మహిళలకు భద్రత – ప్రత్యేక పోలీసు వ్యవస్థ –  ఆపదలో ఉన్న మహిళలకు సెల్‌ఫోన్ల ద్వారా 5 నిమిషాలలో సహాయం అందించగల రక్షణ వ్యవస్థ.

3) యువతకు ఉద్యోగ/ఉపాధికి ప్రాధాన్యం – ఇంటికో ఉద్యోగం, మాన్యుఫ్యాక్చరింగ్, సర్వీసెస్, ఐటీ రంగాలకు ప్రోత్సాహం

4) పరిశ్రమలకు, ఇళ్ళకు నిరంతర విద్యుత్– సోలార్, పవన విద్యుత్‌కు సబ్సిడీ, సాంకేతిక సహాయం.

5) గుడిసెలు లేని తెలంగాణ – పేదలందరికీ రూ.లక్షా 50 వేలతో ఉచిత గృహం – ప్రతి గ్రామానికి తారురోడ్డు –ప్రతి వీధికీ సిమెంటు రోడ్డు – ప్రతి ఇంటికి ఉచితంగా మరుగుదొడ్డిని నిర్మించి ఇస్తాం.

6) వృద్ధులకు,వితంతువులకు రూ. 1000,వికలాంగులకు రూ. 1500పెన్షన్‌లు–ప్రతి నియోజకవర్గంలో వృద్ధాశ్రమాలు

7) పేద పిల్లలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య – కాలేజి విద్యార్థులకు ఐపాడ్ – మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యా విధానంలో మార్పులు.

8) 'ఎన్‌టిఆర్ హెల్త్ కార్డ్' ద్వారా అన్నిరకాల వ్యాధులకు కార్పొరేట్, ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రూ. 2.5 లక్షల వరకు ముందుగా డబ్బు చెల్లించే అవసరం లేకుండా ఉచిత పరీక్షలు, ఉచిత చికిత్స – పండంటి బిడ్డకు రూ. 10 వేలు – ఆరోగ్యశ్రీ కంటే మెరుగైన సేవలు.

9) "ఎన్‌టిఆర్ సుజల" పథకం క్రింద ప్రతి గ్రామానికి/పట్టణానికి రక్షిత నీటి సరఫరా – ప్రతి వీధికి ఉచిత కుళాయి – ఇంటింటికీ రూ. 2 లకే 20 లీటర్ల మినరల్ వాటర్ క్యాన్ సరఫరా పథకం.

10) 09-07-2012 తేదీన ప్రకటించిన మా "బీసీ డిక్లరేషన్" ప్రకారం, వెనుకబడిన తరగతులకు 100 శాసనసభ స్థానాలు, రూ. 10 వేల కోట్లతో ప్రత్యేక బడ్జెట్ కేటాయింపును అమలుచేస్తాం, బీసీ సబ్‌ప్లాన్ ప్రవేశపెట్టి, అమలుకు చట్టం చేస్తాం – చేనేత రుణాలు, పవర్‌లూమ్స్ రుణాలు మాఫీ.

11) ప్రతి జిల్లాకు, పట్టణానికి, మండలానికి, గ్రామానికి ఒక దార్శనిక పత్రాన్ని (విజన్ డాక్యుమెంట్) తయారు చేసి అమలు చేస్తాం. సహజవనరులు, అవకాశాలు, అవసరాలు గుర్తించి ఈ ప్రణాళికలను రూపొందిస్తాం.

12) అవినీతిరహిత సుపరిపాలన – పాలనలో పారదర్శకత – పెరుగుతున్న నిత్యావసరాల ధరల నియంత్రణకు ప్రత్యేక చర్యలు – ప్రభుత్వ ఉద్యోగులకు అన్ని వసతులు, వనరులు కల్పిస్తూ సత్సంబంధాలు కలిగి ప్రజలకు సుపరిపాలన అందిస్తాం.

నా అనుభవాన్ని, పలుకుబడిని వినియోగించి కేంద్రంతో పోరాడి మీ అందరి సహకారంతో పైన తెలిపిన హామీలను అమలు పరచగలనన్న ఆత్మవిశ్వాసం నాకు ఉంది. అయితే కేంద్ర ప్రభుత్వంతో పోరాడాలంటే పార్లమెంటులోనూ, అసెంబ్లీలోనూ అఖండ మెజారిటీ ఉన్నప్పుడే కేంద్రం మెడలు వంచి కొత్త రాష్ట్రానికి అవసరమైన నిధులను, పథకాలను సాధించుకోవచ్చు. ఇందుకు కావలసిన అఖండ మెజారిటీని తెలంగాణ ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఇచ్చినట్లయితేనే ఇది సాధ్యం అవుతుంది. చిన్నా చితక పార్టీలకు, చిత్తశుద్ధిలేని పార్టీలకు, అసమర్థ పార్టీలకు, అవినీతి పార్టీలకు మీ విలువైన ఓటును వేసి వృథా చేసుకోవద్దని నా విజ్ఞప్తి, సమర్థ, సుస్థిర పాలనను, అభివృద్ధిని అందించగల ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశాన్ని చేజార్చుకోవద్దని, తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించమని నా విన్నపం.

పేదరికంలేని సమసమాజాన్ని, నవసమాజాన్ని నిర్మించుకునేందుకు మీరు ఏప్రిల్ 30వ తేదీన తీసుకునే నిర్ణయం ఎంతో కీలకమైనది. అవినీతి, అసమర్థత, ఆశ్రిత పక్షపాతంతో, ప్రజల, ప్రభుత్వ ఆస్తులు కొల్లగొట్టిన రాజకీయ పార్టీలను ఎన్నుకోవద్దని నా మనవి. ఉద్యమాన్ని అడ్డుపెట్టుకుని అక్రమదారుల్లో కుటుంబ ఆస్తులు పెంచుకుని తెలంగాణలో కొన్ని వర్గాలకు మాత్రమే కొమ్ముకాసే పార్టీకి మీ ఓటేసి మోసపోవద్దని నా విజ్ఞప్తి. సుస్థిర, సమర్థ, సుపరిపాలన అందించి సామాజిక తెలంగాణ నిర్మించే అనుభవజ్ఞులైన ముందు చూపుగల నాయకులు గల తెలుగుదేశం పార్టీని ఎన్నుకొంటే బంగారు తెలంగాణ స్థాపన తథ్యమని మీకు హామీ ఇస్తున్నాను. తెలుగుదేశం పార్టీ ఎన్నికల గుర్తు 'సైకిల్'కే ఓటువేసి ఉజ్వల తెలంగాణ స్థాపనకు నాంది పలకమని నా విన్నపం.

**దయచేసి ఆలోచించండి ! సరైన నిర్ణయం తీసుకోండి ! నవ తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కండి !**

ఇట్లు

మీ

(నారా చంద్రబాబునాయుడు)

# అమరవీరులకు నివాళులు




తెలంగాణ సాధనలో వందలాది యువకులు, విద్యార్థులు అమరులు అయ్యారు. వారి కుటుంబాలను తెలుగుదేశం పార్టీ ఆదుకుంటుంది. వారి కుటుంబాలకు గౌరవప్రదమైన స్థానం కల్పిస్తాం. ముఖ్యంగా-

1) ప్రతి అమరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తాం.

2) ప్రతి అమరుల కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తాం.

తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొన్న వారిపై ఉన్న కేసులను పూర్తిగా ఎత్తివేస్తాం.

# నవ తెలంగాణను నిర్మిద్దాం...

**తెలంగాణ ప్రధానంగా వ్యవసాయ ఆధారిత రాష్ట్రం. పాడి-పంట మన సంస్కృతి. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో అత్యధికులు వ్యవసాయం, పాడి, కోళ్ళ పెంపకం, రైస్ మిల్లులు, అటవీ ఉత్పత్తులు, సంప్రదాయ కుల వృత్తులు మొదలైన వాటిపై ఆధారపడి ఉన్నారు. తెలంగాణ ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ఉపాధి అవకాశాలు పెరగాలి. వ్యవసాయ సమగ్రాభివృద్ధికి కావలసిన విధానాలను రూపొందించి, నిధులను సమకూర్చి సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించాలి.**

గత కొన్నేళ్ళుగా విత్తనాలు, పనిముట్లు, వ్యవసాయ పద్ధతుల్లో ఎటువంటి మార్పు లేకుండా వ్యవసాయం ఆధునికతకు దూరంగా పాత పద్ధతిలో జరుగుతోంది. మరోవైపు కొన్ని రాష్ట్రాలు వ్యవసాయ రంగంలో ఆధునికతను జోడించి మంచి వ్యవసాయ వృద్ధి రేటును నమోదు చేస్తున్నాయి. మనం కూడా శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయానికి జోడించి వ్యవసాయంపై ఆధారపడ్డ ప్రజల ఆదాయం పెంచి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా ప్రణాళికను అమలు చేయటమే తెలుగుదేశం మొదటి ప్రాధాన్యత. ముఖ్యంగా రైతులకు చౌకధరలకు మేలురకం విత్తనాలను అందుబాటులోకి తెస్తాం. షేడ్‌నెట్, గ్రీన్‌హౌస్ టెక్నాలజీని గ్రామీణ రైతులకు చేరువగా తీసుకువస్తాం. ఆధునిక వ్యవసాయ పనిముట్లను రాయితీ ధరలపై అందజేస్తాం. భూసార పరీక్షల నుండి ఎరువుల వినియోగం, పంట కోతలు, నూర్పిళ్ళ వరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతు ముంగిట చేరుస్తాం. ఏ భూములకు ఎటువంటి పంట శ్రేయస్కరం, వాతావరణ వివరాలు, నీటి లభ్యత తదితర అంశాలపై శాస్త్రవేత్తల సలహాలను, సూచనలను సకాలంలో రైతులకు అందేలా శ్రద్ధ వహిస్తాం. మండలానికి ఒక ఆగ్రో ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తాం. ప్రతి జిల్లాలో ఒక మెగా అగ్రి పార్క్‌ను నెలకొల్పుతాం. ఆయా జిల్లాలలో పండే పంటలకు అనువైన నిల్వ వసతులను (కోల్డ్ స్టోరేజ్‌లు, గోడాన్‌లు) పెంపొందిస్తాం. వ్యవసాయ మార్కెట్ యార్డులను ఆధునీకరిస్తాం. రైతుకు లాభసాటి ధర వచ్చేందుకు స్వామినాథన్ సిఫారసులు అమలయ్యేలా చూస్తాం. అగ్రికల్చరల్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీలను నెలకొల్పుతాం. ప్రతి రైతుకు తాను చేసే సేద్యం లాభసాటి వృత్తిగా మారేలా అన్ని వసతులు, సదుపాయాలు కల్పిస్తాం. రైతులకు మేలు చేసే పంట బీమా పథకాన్ని తెస్తాం. విపత్తుల వల్ల రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లినా ఇన్సూరెన్స్ సంస్థలే ఆ నష్టాన్ని భరించి రైతులను ఆదుకునేలా చూస్తాం. రూ.5 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి (మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్) ఏర్పాటు చేస్తాం. కుటీర పరిశ్రమలు, సాంప్రదాయ వృత్తులను ఆధునీకరించి, ఆర్థిక తోడ్పాటు అందించడం ద్వారా ఉపాధికి భద్రత కలిగిస్తాం.

నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాన్ని సత్వరమే పూర్తిచేస్తాం. ప్రాధాన్యతా క్రమంలో వాటికి నిధులు మంజూరుచేసి, నిపుణుల పర్యవేక్షణలో వేగిరమే ఫలితాలు అందేలా కృషి చేస్తాం. ఎత్తిపోతల పథకాలకు విద్యుత్ అవసరాలను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం. చెరువులను, కుంటలను అభివృద్ధి పరిచి వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌ల ద్వారా భూగర్భ జలాలను సంరక్షిస్తాం. ప్రతి నీటి



చుక్కను ఒడిసిపట్టి త్రాగు, సాగు నీటికి ఉపయోగపడేలా ప్రాజెక్టులను తీర్చిదిద్దుతాం.

వ్యవసాయానికి 9 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా చేస్తాం. ట్రాన్స్‌ఫార్మర్లకు 24 గంటల్లో మరమ్మత్తులు నిర్వహించి రైతుల పనులకు ఎటువంటి ఆటంకం లేకుండా చూస్తాం. ట్రాన్స్‌ఫార్మర్ రోలింగ్ స్టాక్ పెంచుతాం.

వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ, ఉద్యానవన, పౌల్ట్రీ రంగాలకు, మేకలు, గొర్రెల పెంపకం, చేపల పెంపకానికి ఆధునిక, సాంకేతికత పరిజ్ఞానాన్ని జోడిస్తాం. విలువ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించి వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడిన కుటుంబాల రాబడి పెంచుతాం. వ్యవసాయం, మాన్యుఫాక్చరింగ్, సేవారంగాల్లో ఉత్పాదక శక్తిని పెంపొందించటానికి ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీ ఉపయోగిస్తాం.

## నవ తెలంగాణ సత్వర అభివృద్ధికి సువర్ణావకాశాలు

నవ తెలంగాణ రాష్ట్రం అతివేగంగా ఆర్థిక ప్రగతి సాధించేందుకు అవకాశాలు ఎన్నో ఉన్నాయి. వ్యవసాయంతో పాటు పారిశ్రామిక, సేవా రంగాలలో ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడగల సామర్థ్యం హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు ఉంది. ప్రభుత్వ యంత్రాంగం, ప్రైవేటు రంగం, పౌర సంస్థలు కలిసి తెలంగాణలో ఉన్న విజ్ఞాన సంపదను, సాంకేతిక నైపుణ్యాలను వినియోగించి పౌరుల సంక్షేమానికి, ఆర్థిక ప్రగతికి ఉపయోగపడే విధంగా కృషి చేయాలి. తెలంగాణలో ఉన్నత చదువులు చదివిన, విజ్ఞానవంతులైన, సాంకేతిక నైపుణ్యత కలిగిన వారు ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పరిశోధన, శాస్త్ర-సాంకేతిక రంగాల్లో పుష్కలంగా ఉన్నారు. ఇంకా పరిశోధన, అభివృద్ధి రంగాలలో ప్రపంచవ్యాప్తంగా పేరొందిన సంస్థలలో పనిచేసే తెలంగాణ వారి సహాయంతో అభివృద్ధికి బాటలు వేసుకుందాం. ఈ వనరులు వినియోగించుకుని నవ తెలంగాణను నిర్మించుకుందాం.

ఇందుకు తెలుగుదేశం పార్టీ ఈ క్రింది విధానాలను అమలుపరుస్తుంది.

## నవ తెలంగాణ - యువ తెలంగాణ నిర్మాణానికి -

1. విజ్ఞానంతో కూడిన ప్రాంతీయ, వ్యవసాయ, పారిశ్రామిక, ఆర్థిక వ్యవస్థగా రూపొందేందుకు అనువైన విధానాలను అవలంబించడం.
2. పదేళ్ళలో 50 లక్షల ఉద్యోగ, ఉపాధి, అవకాశాలు సృష్టించగలిగే పరిశోధన, పరిజ్ఞానాన్ని అందించగలిగే విశ్వవిద్యాలయాలను, సంస్థలను స్థాపించి పరిశ్రమల అభివృద్ధికి మౌలికమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే విధంగా విద్యారంగాన్ని తీర్చిదిద్దడం.
3. వ్యాపార అభివృద్ధి లక్ష్యంగా సాంకేతిక పరిజ్ఞాన కేంద్రాలను (టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్లు) ఏర్పాటుచేసి వీటిని ప్రపంచస్థాయి పరిశోధన - విద్యా సంస్థలతో అనుసంధానం చేయడం.
4. వ్యవసాయదారులు, వ్యాపారస్తులు, పరిశోధకులు, పెట్టుబడిదారులు, ప్రభుత్వం కలిసి సమగ్రమైన సమాచార పరిజ్ఞాన వ్యవస్థను సృష్టించి వ్యవసాయ, వ్యాపార పరిశ్రమల అభివృద్ధికి అనువైన వాతావరణాన్ని నిర్మించడం.
5. తెలంగాణ రాష్ట్రాన్ని దేశ విత్తన రాజధానిగా మార్చేందుకు కావాల్సిన అన్ని మౌలిక వనరులు ఏర్పాటు చేయడం.
6. ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో వేగవంతంగా, పారదర్శకమైన నిర్ణయాలు తీసుకుని అభివృద్ధికి కావలసిన నిర్ణయాలు త్వరితగతిన తీసుకునే యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం.
7. ఇప్పటికే నిర్మించిన మౌలిక సదుపాయాలను వినియోగించుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులను ఆకర్షించి, పరిశ్రమలను నెలకొల్పి, పెద్ద ఎత్తున సుస్థిరమైన ఉద్యోగాలను కల్పించడం.

## మైక్రో, స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (MSME) క్లస్టర్స్

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో లభించే పంటలు, ముడి సరుకులు, మానవ వనరుల ఆధారంగా చిన్న, మధ్యతరగతి పరిశ్రమలను వ్యవసాయ, వ్యవసాయేతర రంగాలలో స్థాపిస్తాం.

ఈ చిన్న పరిశ్రమలకు అతి తక్కువ ఖర్చుతో సమిష్టిగా సాంకేతిక పరిజ్ఞానాన్ని, మానవ వనరులను, స్థానిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకునే అవకాశం కలుగుతుంది. పరిశ్రమల స్థాపనకు అనువైన ప్రాంతాలను గుర్తించి అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటుచేసి సాంకేతిక నైపుణ్య అభివృద్ధిని, బ్యాంకింగ్, మార్కెటింగ్ వ్యవస్థలను అనుసంధానం చేసి అత్యధిక సంఖ్యలో స్థానికంగా ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తాం.

## పరిశ్రమలు స్థాపించే వారికి ప్రోత్సాహం

నవ తెలంగాణ నిర్మాణంలో యువతకు పరిశ్రమలు స్థాపించే శక్తియుక్తులను, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు కావలసిన అన్ని సహాయ సహకారాలు అందిస్తుంది మా ప్రభుత్వం. పరిశ్రమల స్థాపనకు, వ్యాపార అభివృద్ధికి కావలసిన అనువైన వాతావరణం కల్పిస్తుంది. కొత్తగా పరిశ్రమలు స్థాపించేవారికి సులభంగా కావలసిన అన్ని అనుమతులను సులువుగా పొందే ఏర్పాటు చేయడం, నష్టాల బారిన పడకుండా తీసుకోవలసిన చర్యల గురించి అవగాహనా కార్యక్రమాలు, మార్జిన్ మనీ సహాయం, సరళమైన నిబంధనలు, సత్వర అనుమతులు ఇవ్వడం ఈ ప్రక్రియలో ప్రధాన అంశం.

ప్రత్యేకంగా ఈ క్రింది అంశాలు పరిశ్రమల స్థాపనకు ఉపయోగపడతాయని తెలుగుదేశంపార్టీ భావిస్తున్నది.

1. ఒకేచోట పరిశ్రమల సమాచారం అందించే కేంద్రాలు.
2. సింగిల్ విండో విధానంలో పరిశ్రమల స్థాపన - సరైన పత్రాలు సమర్పించిన 7 రోజుల్లో అనుమతి.
3. పన్నుల హేతుబద్ధీకరణ, పన్నులు చెల్లింపు విధానం సులభతరం చేయడం - కేసుల పరిష్కారానికి సత్వర నిర్ణాయక వ్యవస్థ.
4. పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యానికి అనుకూలమైన విధానాలు.
5. వెంచర్ కేపిటల్ సదుపాయం - ఇన్‌క్యుబేషన్ కేంద్రాలు.
6. పారదర్శకమైన భూకేటాయింపుల విధానం.
7. సత్వర రుణసౌకర్యం కల్పించే బ్యాంకింగ్ వ్యవస్థ.
8. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందేందుకు ప్రత్యేక వ్యవస్థ.
9. సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందగలిగే నిధి.
10. ఖాయిలాపడిన పరిశ్రమలను పునరుద్ధరించేందుకు కావలసిన నిధి ఏర్పాటు.

## నైపుణ్యాల అభివృద్ధి - వృత్తి విద్య

రాష్ట్రంలో అన్నిరంగాల్లో నైపుణ్యం కలిగిన వ్యక్తుల కొరత ఉన్నది. ముఖ్యంగా వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, నిర్మాణ, సేవ, మాన్యుఫాక్చరింగ్ రంగాల్లో నిపుణుల కొరత ఎక్కువగా ఉందని అంచనా. ఈ కొరతను అధిగమించేందుకు "స్కిల్ డెవలప్‌మెంట్ హబ్స్" అన్ని జిల్లా కేంద్రాలలో పరిశ్రమలకు అనుబంధంగా ఏర్పాటు చేస్తాం. అందుబాటులో ఉన్న అన్ని ప్రైవేటు, పబ్లిక్ సంస్థలలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్‌ను అభివృద్ధి చేస్తాం. ఇంజనీరింగ్/వృత్తి కళాశాలల్లో సాంకేతిక శిక్షణా కేంద్రాలను ఏర్పాటుచేసి నైపుణ్యాల అభివృద్ధికి వినియోగిస్తాం. రాష్ట్రంలోని ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను అభివృద్ధిపరచి ఎక్కువమంది స్కిల్ డెవలప్‌మెంట్ పొందేందుకు చర్యలు తీసుకుంటాం. పాఠశాల స్థాయిలోనే వొకేషనల్ ఎడ్యుకేషన్ కేంద్రాలను ఏర్పాటుచేసి నైపుణ్యాల అభివృద్ధిపట్ల, చేతివృత్తుల పట్ల యువతలో ఆసక్తిని కల్పిస్తాం.



## మౌలిక వసతుల అభివృద్ధి

నూతన రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి కావలసిన అన్ని ప్రాథమిక మౌలిక వసతులు తప్పనిసరిగా ఏర్పాటు చేయవలసిన బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుంది. దీనికి కావలసిన రోడ్లు, రవాణా వ్యవస్థ, గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థ, రైల్వే వ్యవస్థ, టెలీ కమ్యూనికేషన్, ఆప్టిక్ ఫైబర్ వ్యవస్థలను ఏర్పాటు చేస్తాం. కేంద్ర ప్రభుత్వం ఈ క్రింది మౌలిక సదుపాయాలను రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు బిల్లులో ఆమోదించింది.

1. ఎన్టీపీసీ ద్వారా 4 వేల మెగావాట్ల ఉత్పత్తి చేయగల విద్యుత్ కేంద్రం ఏర్పాటు.
2. వెనుకబడిన ప్రాంతాలకు నేషనల్ హైవేస్ ఆథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా రోడ్ కనెక్టివిటి ఏర్పాటు చేయడం.
3. ఖాజీపేటలో రైల్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మించడం.
4. హైదరాబాద్ నుంచి నూతన ఆంధ్రప్రదేశ్ రాజధానికి, తెలంగాణలోని ఇతర పట్టణాలకు వేగవంతమైన రైల్ రోడ్డు అనుసంధాన వ్యవస్థను ఏర్పాటు చేయడం.
5. గిరిజన యూనివర్సిటీ, హార్టికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు.
6. హెల్త్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం.

పైన తెలిపిన అభివృద్ధి పథకాలను సత్వరమే అమలు చేస్తాం. పన్ను రాయితీలను వినియోగించుకుంటాం, కేంద్ర ప్రభుత్వం నుండి అదనంగా నిధులు రాబడతాం. అంతర్జాతీయ సంస్థలను ఆహ్వానించి నవ తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు, పరిశ్రమలకు అనువైన వ్యాపార వాతావరణాన్ని సృష్టిస్తాం. రాబోయే అయిదేళ్ళలో అన్ని పథకాలను ప్రారంభించి పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని తెలుగుదేశంపార్టీ హామీ ఇస్తున్నది.

తెలంగాణ రాష్ట్రంలో మిగులు బడ్జెట్ ఉంటుందని అంచనా. ఈ మిగులు రెవెన్యూ రాబడిని వెనుకబడిన ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి, వెనుకబడిన వర్గాల సమగ్రాభివృద్ధికి వినియోగిస్తాం. అభివృద్ధి చేసి చూపిన అనుభవం, సామాజిక న్యాయం చేయాలనే తపన, ముందుచూపుతో బాధ్యతాయుతంగా పనిచేయించే సమర్థత, వివాదరహిత వ్యక్తిత్వం, జాతీయ స్థాయి పరిచయాలు కలిగిన వ్యక్తి నాయకుడుగా ఉన్న తెలుగుదేశం పార్టీ ద్వారానే నవ సామాజిక తెలంగాణ నిర్మాణం సాధ్యమవుతుంది.

ప్రజల సహకారంతో, ఉద్యోగుల పట్టుదలతో, పారిశ్రామిక వేత్తల పెట్టుబడులతో నవ తెలంగాణను నిర్మించే బాధ్యతను తెలుగుదేశంపార్టీ తీసుకుంటుంది.

మూతపడిన పరిశ్రమలను తెరిపించి, కొత్త పరిశ్రమలు స్థాపించి, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించి, లక్షలాది యువతకు ఉద్యోగాలు కల్పించడం మనముందున్న గురుతర బాధ్యత. ఈ గురుతరమైన బాధ్యతను నిర్వర్తించగల సత్తా ఉన్న తెలుగుదేశంపార్టీకే తెలంగాణ ప్రజలు అధికారం అప్పగించాలి. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో గతంలో ఇక్కడ జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకుని ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలి.

ఈ మేనిఫెస్టోలో ప్రకటించిన వివిధ హామీల అమలుకు కావలసిన ఆర్థికపరమైన అన్ని అంశాలను పరిగణించాం. రాష్ట్రానికి ఉన్న రెవెన్యూ మిగులు, అభివృద్ధి అవకాశాలు, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రాయితీలు, రాబోయే పెట్టుబడులు వేగవంతమైన ఆర్థిక వృద్ధిని సాధించడం ద్వారా పై హామీల అమలుకు కావలసినంత నిధులు ప్రభుత్వానికి సమకూరుతాయని మా విశ్వాసం. అంతేకాకుండా, అవినీతిని అరికట్టడం ద్వారా నిధులను సక్రమంగా వినియోగించి పై హామీలు అమలుచేయగలం.

# వ్యవసాయం - నీటిపారుదల - విద్యుత్ రంగాలు

## వ్యవసాయరంగ పునర్నిర్మాణం
## రైతుకు పూర్వ వైభవం

**తెలుగుదేశం ప్రభుత్వం 2003-04 సంవత్సరం నాటి వ్యవసాయ బడ్జెట్‌లో 9.42% ప్రణాళికా నిధులను కేటాయించి వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చింది. కరువు కాటకాలు ఉన్నప్పటికీ వ్యవసాయం కోసం 9 గంటల విద్యుత్ తెలుగుదేశం ప్రభుత్వం అందించగా, కాంగ్రెస్ ప్రభుత్వం 3-4 గంటలు కూడా రైతులకు కరంటు ఇవ్వలేదు. దీనికి తోడు డీఏపీ, పొటాష్ లాంటి ఎరువుల ధరలు 300% పెంచారు. రూ.2 లక్షలకు పైగా రైతుమిత్ర గ్రూపులు ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు మేము కృషి చేశాం. 20 లక్షల టన్నులు సామర్థ్యం గల గోడౌన్‌లు నిర్మించాం. కానీ కాంగ్రెస్ పార్టీ పదేళ్లలో 5 లక్షల టన్నుల సామర్థ్యం గల గోడౌన్‌లు కూడా నిర్మించలేదు.**

కాంగ్రెస్ పాలనలో ఒకవైపు విద్యుత్ కోతలు, మరోవైపు కొత్త పెట్టుబడులు లేక సకాలంలో రైతుకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు దొరకక వ్యవసాయ రంగం కుదేలయ్యింది. గిట్టుబాటు ధరలు లభించక రైతులు నష్టాల్లో కూరుకుపోయారు.

సంక్షోభంలో ఉన్న సేద్యాన్ని సరిదిద్ది వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి వ్యవసాయం, వ్యవసాయాధారిత పరిశ్రమల అభివృద్ధి ప్రథమ కర్తవ్యంగా తెలుగుదేశం పార్టీ భావిస్తున్నది.

### వ్యవసాయ రుణాల మాఫీపై తొలి సంతకం

అందుకే తెలుగుదేశం పార్టీ వ్యవసాయ రుణాలను మాఫీ చేసేందుకు నిర్ణయించింది. అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ ఫైలుపై మొదటి సంతకం చేస్తాం.

రుణమాఫీ వ్యవసాయ రంగానికి కొంత ఉపశమనం మాత్రమే. వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చాలంటే కొన్ని కీలకమైన నిర్ణయాలు, నిధులు అవసరం.

రాష్ట్ర బడ్జెట్‌కు అనుబంధంగా ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరుగుతుంది. నవ తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి గల వ్యవసాయ సమస్యల పరిష్కార కేంద్రాన్ని (ఇంటర్నేషనల్ అగ్రి సొల్యూషన్స్ ఇనిస్టిట్యూట్) ఏర్పాటు చేస్తాం.

తెలంగాణలో ఇంకా చాలా ప్రాంతాల్లో మెట్ట వ్యవసాయం సాగులో ఉంది. అవకాశం ఉన్నచోట మెట్ట ప్రాంతాలకు సాగునీటి సౌకర్యం కల్పిస్తూ, సాధ్యం కాని చోట్ల వాటర్ కన్జర్వేషన్, వాటర్ హార్వెస్టింగ్, వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్, మైక్రో ఇరిగేషన్ ప్రక్రియల ద్వారా మెట్ట వ్యవసాయంలో రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి అదనపు ఉత్పత్తిని సాధిస్తాం. బావులు/బోరుబావులుపైన ఆధారపడి ఉన్న పొలాల్లో నీటిని పొదుపుగా వాడి శాస్త్రీయ వ్యవసాయ విధానాల ద్వారా అధిక ఉత్పత్తి సాధిస్తాం. అందుకు రోజుకు కనీసం 9 గంటల విద్యుత్ ఉచితంగా అందిస్తాం. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణాన్ని, అధిక దిగుబడిని సాధించేందుకు సబ్సిడీతో మైక్రో ఇరిగేషన్ (డ్రిప్/స్ప్రింక్లర్) విధానాలను విరివిగా అమలు చేస్తాం. తోటల పెంపకం, మల్బరీ సాగు, పత్తి, పసుపు, మొక్కజొన్న, వేరుశనగ లాంటి యితర వాణిజ్య పంటలను ప్రోత్సహించి మెట్ట వ్యవసాయాన్ని మెరుగుపరుస్తాం.



అధిక ఉత్పత్తిని సాధించేందుకు భూసార పరీక్షల ఆధారంగా, ఎరువులు, సూక్ష్మ పోషకాలు (మైక్రో న్యూట్రియంట్స్) శాస్త్రీయంగా వాడి అధిక అభివృద్ధిని సాధిస్తాం.

భూసార పరీక్షల ఆధారంగా రాష్ట్రంలోని చిన్న, సన్నకారు రైతులకు కాంప్లెక్స్ ఫెర్టిలైజర్స్ / మైక్రో న్యూట్రియంట్స్ సరఫరా నిమిత్తం రూ.400 కోట్ల ప్రత్యేక నిధి ఏర్పాటుచేస్తాం. దీనివల్ల రాష్ట్రంలో 30 లక్షల మంది సన్నకారు, చిన్నకారు రైతులకు లాభం చేకూరుతుంది.

డా॥ఎం.ఎస్.స్వామినాథన్ సమర్పించిన వ్యవసాయ నివేదికల ఆధారంగా కనీస మద్దతు ధరను నిర్ణయిస్తాం. కమిటీ యితర సిఫార్సులను అమలు చేస్తాం.

వ్యవసాయానికి కావలసిన విత్తనాలు, ఎరువులు, పెట్టుబడులు, సబ్సిడీలు, రుణాలు అందించడమే కాకుండా వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు రైతు దగ్గరకు చేరుస్తాం.

ప్రస్తుతం ఉన్న క్రాప్ ఇన్స్యూరెన్స్ విధానాన్ని సవరించి పెట్టుబడి మాత్రమే కాకుండా దిగుబడికి కూడా బీమా సౌకర్యం ఏర్పాటు చేస్తాం.

ఆదర్శ రైతు పథకాన్ని పునః సమీక్షించి రైతుకు మెరుగైన సేవలను అందిస్తాం. రైతు సంఘాలను, రైతుమిత్ర గ్రూపులను ప్రోత్సహించి, కృషి విజ్ఞాన కేంద్రాలను, వ్యవసాయ విశ్వవిద్యాలయాలను అనుసంధానం చేసి, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను, వ్యవసాయ పద్ధతులను రూపొందించి అమలు చేస్తాం.

ఆధునిక యంత్రాలనూ, అధిక ఉత్పతికి దోహదపడే విత్తనాలను వినియోగించి పండ్ల తోటలు, వాణిజ్య పంటలకు తగిన ప్రోత్సాహకాలను అందిస్తాం.

విత్తన ఉత్పత్తిలో సత్ఫలితాలు సాధిస్తున్న రైతులకు అవసరమైన సాంకేతిక, ఆర్థిక సహాయం అందించి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే "విత్తన రాజధాని"గా చేస్తాం.

పెట్టుబడులను, సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి మెట్ట ప్రాంతాల్లో, రాబోయే అయిదేళ్ళలో 50%, సాగునీటి ప్రాంతాల్లో 25% అధిక ఉత్పత్తిని సాధించడం మా లక్ష్యం.

గొలుసుకట్టు చెరువుల విధానాన్ని పునరుద్ధరించి నీరు వృథా కాకుండా చర్యలు తీసుకుంటాం. నదీ జలాలతో చెరువులు నింపేందుకు కృషి చేస్తాం. గ్రీన్ హౌస్ కల్టివేషన్‌ను ప్రోత్సహిస్తాం.

ప్రభుత్వ, ప్రైవేటు రంగం, మహిళా సంఘాల, సహకార సంఘాల భాగస్వామ్యం కల్పిస్తాం. శీతల గిడ్డంగులను నిర్మించి, వ్యవసాయ ఉత్పత్తులను రైతు లాభసాటి ధరకు అమ్ముకునే అవకాశాన్ని కల్పిస్తాం.

మండలస్థాయి వరకు గోడౌన్లు, కోల్డ్ స్టోరేజ్ వసతులను కల్పిస్తాం. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన రైతు బంధు' పథకాన్ని మెరుగుపరుస్తాం. అన్ని పట్టణ ప్రాంతాల్లో అదనంగా రైతుబజార్లు ఏర్పాటు చేస్తాం.

వ్యవసాయ ఉత్పత్తులకు విలువ ఆధారిత పరిశ్రమలు స్థాపించి, స్థానికంగా ఉపాధి కల్పించడమే కాకుండా రైతుకు అదనపు ఆదాయాన్ని సమకూరుస్తాం. ఇందుకు కావలసిన ప్రాథమిక సౌకర్యాలైన విద్యుత్, రోడ్లు, నీరు, మార్కెటింగ్, స్టోరేజీ సౌకర్యాలను కల్పిస్తాం.

కేంద్ర ప్రభుత్వం ద్వారా లభించే అన్ని పథకాలు, నాబార్డ్, బ్యాంకుల ద్వారా ఉన్న సౌకర్యాలను, రాయితీలను అనుసంధానం చేసుకుని వ్యవసాయాన్ని, వ్యవసాయాధారిత పరిశ్రమలను అభివృద్ధి చేస్తాం.

విదేశాల్లో వ్యవసాయ ఉత్పత్తులకు ఉన్న గిరాకీని గుర్తించి వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసేందుకు 'అగ్రికల్చరల్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ సంస్థను' ఏర్పాటు చేస్తాం.

సౌర వ్యవసాయ పంపుసెట్లకు 75% సబ్సిడీ ఇస్తాం.

చిరు ధాన్యాల సాగుకు మద్దతుధర కల్పిస్తాం.

ప్రత్యేక విత్తన చట్టం చేస్తాం. బీటీ పత్తి విత్తనాలను సబ్సిడీపై అందిస్తాం.

సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తాం.

ప్రభుత్వ పశువైద్యశాలలకు భవనాలు నిర్మించి, డాక్టర్లను నియమిస్తాం.

పశువులకు మొబైల్ క్లినిక్ – పశుగ్రాసం, విత్తనాలు సరఫరా చేస్తాం.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించి వారికి రుణసౌకర్యాలు కల్పిస్తాం.

వ్యవసాయ యంత్రాలు, ఉపకరణాలు 50% సబ్సిడీ ద్వారా అర్హులైన అందరికీ అందిస్తాం.

రూ. 5000 కోట్లతో మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తాం. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయంతో అనుసంధానం చేస్తాం.

మహిళలకు వ్యవసాయ రంగంలో నైపుణ్యాలను పెంచడం కొరకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తాం.

# నీటిపారుదల రంగం

తెలుగుదేశం పాలన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఒక సువర్ణ అధ్యాయం. తక్కువ బడ్జెట్ రోజులలోనే రూ. 10,279 కోట్లు ఖర్చుపెట్టి రూ. 30 లక్షల ఎకరాలకు (కేవలం ఎకరాకు రూ. 34 వేల ఖర్చుతో) సాగునీటిని అందించాం. పొరుగురాష్ట్రాలు నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టులను రాజకీయ, న్యాయపోరాటాలు జరిపి అడ్డుకున్నాం.

కాంగ్రెస్ పాలనలో జలయజ్ఞం పేరుతో హేతుబద్ధత లేకుండా చేపట్టిన పథకాలన్నీ నిరుపయోగమయ్యాయి. ఇప్పటికే రూ. 82,496 కోట్లు ఖర్చు చేసి అదనంగా సాగులోకి తెచ్చింది సుమారు 50 వేల ఎకరాలు మాత్రమే.

ప్రధాన ప్రాజెక్టులన్నీ అసంపూర్తిగా ఉన్నాయి. ఈ పథకాల పూర్తికి ఇంకా రూ. లక్ష కోట్లకు పైగా నిధులు కావాలి. కాంగ్రెస్ ప్రభుత్వం జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చింది. అలసత్వం, అసమర్థత వల్ల గోదావరి నదిపై బాబ్లీతో సహా 14 అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాన్ని అడ్డుకోలేకపోయింది.

తెలుగుదేశం పార్టీ ప్రణాళికా బద్ధంగా సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇస్తుంది. సంక్షోభంలోకి నెట్టబడిన సాగునీటి వ్యవస్థను బాగుచేస్తుంది.


ఎత్తిపోతల పథకాలకు విద్యుత్ అవసరాలను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం.

సాగునీటి ప్రాజెక్టుల తీరుతెన్నులను పరిశీలించి సాంకేతిక నిపుణుల సహాయంతో ప్రాధాన్యతా క్రమంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ సాగు సాధించేందుకు అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తాం.

జలయజ్ఞం ప్రాజెక్టులలో జరిగిన అవకతవకలను 'స్పెషల్ టెక్నికల్ ఆడిట్' ద్వారా గుర్తించి అక్రమార్కుల నుండి రికవరీ చేస్తాం. అక్రమాలకు బాధ్యులైన వారిని శిక్షిస్తాం. దుర్వినియోగమైన నిధులను రికవరీ చేస్తాం.

ప్రాణహిత-చేవెళ్ళ పథకాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటింపచేసి సత్వరం పూర్తిచేయడానికి కృషి చేస్తాం. దానికి సరిపడా విద్యుత్ ఉత్పత్తిని కూడా సాధిస్తాం. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని చేపడతాం.

తెలుగుదేశం హయాంలో ప్రారంభింపబడిన తర్వాత నత్తనడకన నిర్మాణంలో ఉన్న దేవాదుల, ఎల్లంపల్లి, కంతనపల్లి, బీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్, ఎస్సారెస్పీ వరద కాలువ సహా అన్ని ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి వచ్చే విధంగా రాబోయే అయిదేళ్ళలో అన్ని ప్రాజెక్టులు పూర్తిచేస్తాం.




మైనర్ ఇరిగేషన్ చెరువులను, చిన్ననీటి వనరులను ప్రణాళికాబద్ధంగా మరమ్మత్తులు చేయించి మెట్ట ప్రాంతాల్లో సాగునీటి సౌకర్యం కల్పిస్తాం.

బావులు/బోరులపై ఆధారపడ్డ రైతులకు బాసటగా మైక్రో ఇరిగేషన్ పథకాన్ని విస్తరించి నీటి పొదుపును ప్రోత్సహించి అధిక ఫలసాయాన్ని పొందే మార్గాలను కల్పిస్తాం.

బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ నిర్ణయంపై పోరాడి కృష్ణా నదీ జలాలలో మనకు రావలసిన న్యాయమైన వాటాను సాధిస్తాం.

అక్రమ ప్రాజెక్టులను అడ్డుకునేందుకు న్యాయపరంగా కృషి చేస్తాం.

సత్వర సాగునీటి ప్రాయోజిత కార్యక్రమం (ఏఐబీపీ) తదితర పథకాల ద్వారా అధిక మొత్తంలో కేంద్ర నిధులను తీసుకువచ్చి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసి రైతులకు లబ్ధి చేకూరుస్తాం.

నీటి సద్వినియోగానికి అన్ని సాగునీటి ప్రాజెక్టులను, కాలువలను ఆధునీకరిస్తాం.

# విద్యుత్ రంగం

వరుస కరువులతో రాష్ట్రం విలవిలలాడినప్పటికీ, వ్యవసాయానికి 9 గంటలు నాణ్యత కలిగిన విద్యుత్ అందించి పంటలను కాపాడింది తెలుగుదేశం ప్రభుత్వం. గృహ అవసరాలకు, పరిశ్రమలకు కూడా కొరత లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసింది. కేవలం రూ. 13 వేల కోట్ల వార్షిక ప్రణాళిక బడ్జెట్ కలిగిన పరిస్థితిలో కూడా విద్యుత్ రంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో

7.8% నిధులను కేటాయించి, విద్యుత్ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యతను తెలుగుదేశం ప్రభుత్వం కల్పించింది. అదనంగా 5634 మెగావాట్ల ఉత్పత్తిని పెంచి, సరఫరా-పంపిణీ వ్యవస్థను పటిష్ఠపరచి, పంపిణీ నష్టాలను 27% నుండి 15% తగ్గించింది.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే వ్యవసాయానికి 9 గంటల నాణ్యమైన విద్యుత్‌ను రైతులకు ఉచితంగా ఇస్తాం.

ఎన్టీపీసీ ద్వారా 4 వేల మెగావాట్ల ఉత్పత్తి చేయగల విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేస్తాం. గృహావసరాలకు, పరిశ్రమలకు రెండేళ్ళలో నిరంతరాయంగా 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తాం.

రాష్ట్రంలో సౌర విద్యుత్, పవన విద్యుత్, జలవిద్యుత్ అత్యధికంగా ఉత్పత్తి చేసేందుకు అనువైన ప్రాంతాలు గుర్తించి ప్రత్యేకమైన 'విద్యుత్ ఉత్పత్తి ప్రాంతాలు'గా ప్రకటించి వసతులు, రాయితీలు కల్పించి అభివృద్ధి చేస్తాం.

వ్యవసాయ అవసరాల కోసం, గృహ అవసరాలకోసం, కుటీర పరిశ్రమలకు రాయితీలు కల్పించి సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహిస్తాం. 75% సబ్సిడీతో సోలార్ పంపులను రైతులకు అందిస్తాం. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు, కుటీర పరిశ్రమలకు విద్యుత్ కోతల నుండి ఊరట కలిగిస్తాం.





పంచాయతీల వీధి లైట్లకు, మంచినీటి పథకాలకు, ప్రార్థనా స్థలాలకు, దోభీఘాట్లకు, చేనేత మగ్గాల వారికి, ఇతర కులవృత్తుల వారికి విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తాం.

ఉత్తరాది గ్రిడ్‌ను దక్షిణాది గ్రిడ్‌కు అనుసంధానం చేసే ట్రాన్స్‌మిషన్ రెండవ సర్క్యూట్ పనులను వేగవంతం చేయిస్తాం.

నేదునూరు-శంకరపల్లి గ్యాస్ ఆధారిత పవర్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేస్తాం.

భూపాలపల్లి థర్మల్ విద్యుత్ కేంద్రంలో 1000 మెగావాట్ల విద్యుత్‌ను అదనంగా ఉత్పత్తి చేస్తాం.

ఎఫ్‌యస్ఏ పూర్తిగా రద్దు చేస్తాం. వ్యవసాయ కనెక్షన్‌లకు సర్వీసు ఛార్జీలు రద్దు చేస్తాం.

కొత్త వ్యవసాయ కనెక్షన్‌లను సంవత్సరానికి 50 వేలు మంజూరు చేస్తాం. రాత్రి షిఫ్ట్‌లో పనిచేసే పరిశ్రమలకు విద్యుత్ రేట్లలో రాయితీ ఇస్తాం.

# మహిళా సాధికారత - భద్రత

తెలుగింటి ఆడపడుచులని సంభోధించి అన్న ఎన్టీ రామారావు గారు మహిళలను గౌరవించారు. ఎన్టీఆర్ ఆధ్వర్యంలో మహిళల సమగ్రాభివృద్ధికి తెలుగుదేశంపార్టీ పెద్దపీట వేసింది. ఆ సంప్రదాయం ఈనాటికీ కొనసాగుతోంది. మహిళా సాధికారత సాధించేందుకు చంద్రబాబు డ్వాక్రా వ్యవస్థను దేశంలోనే మేటిగా తీర్చిదిద్దారు. వెలుగు పథకం ద్వారా మహిళా సంఘాల కార్యక్రమాలను విస్తృత పరిచి మేలైన వసతులు కల్పించడం జరిగింది. 2014 సంవత్సరాన్ని మహిళా నామ సంవత్సరంగా ప్రకటించి, మహిళల ఔన్నత్యాన్ని చాటి చెప్పింది తెలుగుదేశంపార్టీ.

మహిళలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ స్వావలంబన కల్పించే దిశగా మహిళా సాధికారత ఉద్యమాన్ని తదుపరి స్థాయికి తెలుగుదేశంపార్టీ తీసుకెళ్తుంది.

మద్యం బెల్టుషాపులను రద్దు చేస్తూ తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాగానే రెండో సంతకంగా చేస్తుంది.

డీ అడిక్షన్ సెంటర్స్‌ను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఆర్థిక చిక్కుల్లో పడిన డ్వాక్రా సంఘాలను పునరుజ్జీవింపజేసే ప్రక్రియలో భాగంగా డ్వాక్రా సంఘాలు తీసుకున్న రుణాలన్నింటినీ అధికారంలోకి రాగానే మాఫీ చేస్తాం. మహిళా సంఘాలకు లక్ష రూపాయల వరకు వడ్డీలేని రుణాలు యిస్తాం.

పొదుపును, 'లైవ్‌లీహుడ్స్' ('బ్రతుకుతెరువు') కోసమే వినియోగించే ప్రస్తుత ఐకెపీ కార్యక్రమాలను రాబోయే రోజుల్లో మహిళల ఆర్థిక పురోభివృద్ధి సాధించేందుకు పరిశ్రమలు, పెద్ద



వ్యాపారాలు చేపట్టే స్థాయికి విస్తరిస్తాం.

పుట్టిన ప్రతి ఆడబిడ్డ పేరుతో 'మహాలక్ష్మి పథకం' క్రింద అర్హులైన కుటుంబాలకు రూ. 30,000 బ్యాంకులో డిపాజిట్ చేసి, యుక్త వయస్సు వచ్చేనాటికి రూ. 2 లక్షలను అందజేస్తాం.

'పండంటి బిడ్డ' పథకం ద్వారా పేద గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యం, పౌష్టికాహారం కోసం రూ. 10 వేలు అందజేస్తాం.

పేద మహిళలకు స్మార్ట్ సెల్‌ఫోన్లను ఉచితంగా ఇస్తాం.

దీపం పథకం క్రింద అర్హులైన పేద కుటుంబాలకు కొత్త గ్యాస్ కనెక్షన్‌లు ఇస్తాం.

సంవత్సరానికి ఒక కుటుంబానికి 12 వంటగ్యాస్ సిలిండర్‌లు ఒక్క గ్యాస్ సిలిండర్‌కు రూ. 100 సబ్సిడీతో ఆధార్ కార్డుతో సంబంధం లేకుండా సరఫరా చేస్తాం.

విద్యారంగంలో మహిళలు అభివృద్ధి చెందేందుకు ఈ క్రింది విధానాలను అమలుపరుస్తాం.



1. హైస్కూలు/ఇంటర్ విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ళ పంపిణీ.
2. బాలికా పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను నియమిస్తాం.
3. అన్ని ప్రభుత్వ కాలేజీల్లో మహిళా విద్యార్థినులకు హాస్టల్ వసతి కల్పించడం.
4. పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు ద్వారా ఆమోదింపజేసే ప్రయత్నం చేస్తాం.
5. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మెరుగు పరచడంతో పాటు, అంగన్‌వాడీ కార్యకర్తలకు వేతనాలు పెంచుతాం. ఉద్యోగ భద్రత కల్పించేందుకు ప్రయత్నిస్తాం. అంగన్‌వాడీలకు భవనాలు నిర్మిస్తాం.
6. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు "కుటీరలక్ష్మి" పథకం ద్వారా ఆర్థిక సహాయం శిక్షణతో బాటుగా, ప్రత్యేక పారిశ్రామికవాడలు ఏర్పాటు చేస్తాం.
7. పేద వితంతువులకు రూ. 1000లు పెన్షన్ మంజూరు చేస్తాం.

## మహిళా భద్రత

మహిళల రక్షణకు ప్రత్యేక పోలీస్ విభాగాన్ని (ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్స్) ఏర్పాటుచేస్తాం. అందులో భాగంగా రాష్ట్రంలో ఐజీ స్థాయి మహిళా అధికారిని, రేంజ్‌లో ఎస్‌పి స్థాయి మహిళా అధికారిని, జిల్లాలో అడిషనల్ ఎస్.పి. స్థాయి మహిళా అధికారిని, డివిజన్ స్థాయిలో డిఎస్‌పి స్థాయి అధికారిని, మండలంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ స్థాయి మహిళా అధికారిని, పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్ స్థాయి మహిళా అధికారిని నియమించడం జరుగుతుంది.

నిర్భయ చట్టాన్ని, గృహహింస చట్టాన్ని, ఇతర మహిళా రక్షణ చట్టాలను కఠినంగా అమలుచేసి విద్యార్థినులపై, మహిళలపై అత్యాచారాలకు అడ్డుకట్ట వేస్తాం. జిపిఎస్ టెక్నాలజీ వినియోగించి ప్రమాదంలో ఉన్న మహిళల రక్షణ కొరకు సెల్‌ఫోన్ ద్వారా పనిచేసే అలారమ్ వ్యవస్థను పోలీస్‌స్టేషన్లకు అనుసంధానిస్తాం.

మహిళా చట్టాలను సమగ్రంగా అమలు చేసే బాధ్యతను మహిళా కమిషన్ నిర్వహించే విధంగా కమిషన్‌ను పటిష్ఠ పరుస్తాం. పిఎన్‌డిటి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తాం. ఒక ఐపిఎస్ అధికారిని మహిళా కమిషన్ కార్యదర్శిగా నియమిస్తాం.

# యువత - భవిత - ఉపాధి

అన్న శ్రీ నందమూరి తారక రామారావుగారు తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుండి యువతకు రాజకీయ సాధికారతను ఇచ్చారు. చంద్రబాబునాయుడు యువతకు ఆత్మవిశ్వాసం పెంచి ఉద్యోగ, వ్యాపార పరిశ్రమల రంగాల్లో ఉన్నత స్థానాలు కల్పించారు. యువతకు ఉన్నత విద్య/సాంకేతిక విద్య అవకాశాలు కల్పించేందుకు పబ్లిక్, ప్రైవేట్ రంగాలలో కళాశాలలు ఏర్పాటు చేయించి గ్రామీణ యువత కూడా సాంకేతిక విద్యను అభ్యసించడానికి అవకాశం కల్పించింది తెలుగుదేశం. అన్ని కళాశాలలు, ఇంజనీరింగ్ కాలేజీలు, పాలిటెక్నిక్ కాలేజీలు, ఐటిఐలలో ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం యథాతథంగా కల్పిస్తూ నాణ్యతా ప్రమాణాలు కలిగిన ఉపాధ్యాయులు, ప్రయోగశాలలు ఉండే విధంగా చర్యలు తీసుకుంటాం.

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మారుతున్న అవసరాలను గుర్తించి ఉన్నత విద్యను, సాంకేతిక విద్యను సమీక్షించి ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యంగా విద్యారంగాన్ని తీర్చిదిద్దడం జరుగుతుంది. ఇంటికొక ఉద్యోగం/ఉపాధి కల్పించే విధంగా 'ఉద్యోగమిత్ర' పథకాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుంది.

సాంకేతిక కళాశాలల్లో, వృత్తి విద్యా కోర్సుల్లో తగిన నైపుణ్యం సంపాదించక ప్రతి సంవత్సరం కళాశాలల నుండి బయటకు వచ్చే 75% విద్యార్థినీ విద్యార్థులు ఉద్యోగావకాశాలు పొందలేక పోతున్నారు.

నాణ్యత, నైపుణ్యత కలిగిన విద్యను అందించి ఉద్యోగాలు దొరికే విధంగా పరిశ్రమలతో అనుసంధానం చేస్తాం.

ప్రతి కళాశాలలో తప్పనిసరిగా అంతర్జాతీయ స్థాయిలో నైపుణ్య అభివృద్ధి కేంద్రం (స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్) మరియు ప్లేస్‌మెంట్ సెల్‌ను ఏర్పాటు చేసి ఉపాధి కల్పన బాధ్యత కళాశాలలే తీసుకునే చర్యలు చేపడుతుంది.

అవకాశం ఉన్నచోటల్లా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు, వ్యాయామశాలలు, స్విమ్మింగ్ పూల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.

బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్‌లు, లైబ్రరీలు, కాలేజీలలో ఉచిత 'వైఫై' సౌకర్యం కల్పిస్తాం.

పరిశ్రమలతో విద్యాసంస్థలను అనుసంధానం చేసి ఎక్కువమంది విద్యార్థులకు అప్రెంటీస్ సౌకర్యాన్ని విధిగా అమలుచేసే ప్రక్రియను చేపడుతుంది.

"స్కిల్ డెవలప్‌మెంట్ మిషన్" ఏర్పాటుచేసి యువతలో నైపుణ్యాల అభివృద్ధికి కృషి చేస్తుంది.

ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ మరియు సాఫ్ట్ స్కిల్స్ డెవలప్‌మెంట్ కోర్సులను అన్ని కళాశాలల సిలబస్‌లో భాగంగా ప్రవేశపెడతాం.

ప్రతి జిల్లా కేంద్రంలో రాష్ట్ర, కేంద్ర సర్వీసులు, ప్రభుత్వరంగ సంస్థలు/బ్యాంకుల పోటీపరీక్షల్లో శిక్షణ ఇప్పించేందుకు ఎన్‌టిఆర్ స్టడీ సర్కిల్స్‌ను ఏర్పాటు చేస్తాం.

ఇంటర్మీడియట్ వరకు ఉచిత బస్‌పాస్ సౌకర్యాన్ని కల్పిస్తాం.

టీయస్‌పీయస్సీని త్వరగా ఏర్పాటు చేస్తాం. తెలంగాణ పబ్లిక్



సర్వీస్ కమిషన్ ఛైర్మన్, సభ్యులుగా ఉన్నత చదువులు చదివిన వారిని, నీతి నిజాయితీలు కలిగిన వారిని, సమర్థులను నియమించి ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా జరిగేటట్లు చర్యలు తీసుకుంటాం.

ప్రతి సంవత్సరం రిక్రూట్‌మెంట్ క్యాలెండర్ ప్రకటింపచేసి నిర్ణీత సమయాలలో ఉద్యోగ నియామకాలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటాం.

ప్రభుత్వ ఉద్యోగాలకు చెందిన దరఖాస్తు ఫారాలకు ఎటువంటి అప్లికేషన్ ఫీజు ఉండదు. ప్రభుత్వ ఉద్యోగాలకు రాతపరీక్ష, మౌఖిక పరీక్షలకు ఉచిత బస్‌పాస్ సౌకర్యం కల్పిస్తాం.

నిరుద్యోగ యువకులకు రూ. 1000 నుండి రూ. 2000 వరకు నిరుద్యోగభృతి కల్పిస్తాం.

కళాశాల విద్యార్థులకు ఉచితంగా టాబ్లెట్ కంప్యూటర్‌లు అందిస్తాం.

స్వయం ఉపాధి కొరకు లక్ష రూపాయల లోపు రుణాలకు వడ్డీ లేకుండా బ్యాంకుల ద్వారా ఏర్పాటు చేయిస్తాం.


లక్షకు పైగా రూ. 50 లక్షల వరకు 3%వడ్డీ రాయితీతో బ్యాంకు రుణాలు ఏర్పాటు చేస్తాం.

ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ–ప్రతి సంవత్సరం డీయస్సీ నిర్వహిస్తాం.

విద్యకు బడ్జెట్‌లో కేటాయింపులు పెంచుతాం.

2014 నుండి 2024 దశాబ్దాన్ని యువత సాధికారత దశాబ్దం 'యూత్ ఎంపవర్‌మెంట్ డికేడ్'గా ప్రకటించి దాని అమలుకు కావలసిన చర్యలు తీసుకుంటాం.

ప్రతి జిల్లా కేంద్రంలో ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ కళాశాలలను ఏర్పాటు చేస్తాం.



# సంక్షేమం - గృహనిర్మాణం

## వెనుకబడిన తరగతుల సంక్షేమం

తెలుగుదేశం బడుగు, బలహీనవర్గాల పార్టీ. తొలి నాటి నుండి నేటి వరకు వెనుకబడిన వర్గాలకు అత్యధిక రాజకీయ ప్రాధాన్యం యిస్తూనే ఉంది. చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని తెలుగుదేశం పార్టీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి 1996వ సంవత్సరంలోనే సిఫారసు చేసింది. పంచాయతీరాజ్, మున్సిపల్ ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ సౌకర్యాన్ని దక్షిణాది రాష్ట్రాల్లో మొదటిసారిగా తెలుగుదేశం పార్టీ అమలు చేసింది.

చేతివృత్తికారులకు శిక్షణ, అధునాతన పరికరాల కల్పనకోసం 'ఆదరణ' పథకాన్ని తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేసింది.

తెలుగుదేశం పార్టీ మొదటినుండి వెనుకబడిన వర్గాలకు అండదండగా ఉంటుంది. 09-07-2012 తేదీన ప్రకటించిన మా "బీసీ డిక్లరేషన్" ప్రకారం, వెనుకబడిన తరగతులకు 100 శాసనసభ స్థానాలు, రూ.10 వేల కోట్లతో ప్రత్యేక బడ్జెట్ కేటాయింపును అమలుచేస్తాం, బీసీ సబ్‌ప్లాన్ ప్రవేశపెట్టి, అమలుకు చట్టం చేస్తాం. డిక్లరేషన్‌లోని అన్ని అంశాలను తూచ తప్పకుండా అమలుచేస్తామని హామీ ఇస్తున్నాం.

బీసీల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించడంతో పాటు సబ్‌ప్లాన్ అమలుకు చట్టం.

- రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లు, పట్టణ అభివృద్ధి సంస్థలు, మార్కెటింగ్ కమిటీలు, మొదలగు ప్రభుత్వ నామినేటెడ్ పదవుల నియామకాల్లో మూడో వంతు రిజర్వేషన్లు బీసీలకు కల్పిస్తాం.
- యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు, పాలక మండళ్లలో 33 1/3 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం.
- జాతీయ బీసీ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించడానికి కృషి చేస్తాం.
- బీసీ జనాభా గణన చేయించి కేంద్రంలో వెనుకబడిన వర్గాల సంక్షేమం కొరకు బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయిస్తాం.
- మారుతున్న ఆర్థిక విధానాల వలన వెనుకబడిన తరగతులవారు ఎదుర్కొంటున్న జీవనోపాధుల సమస్యను సమర్థవంతంగా పరిష్కరించడానికి రాష్ట్ర ప్రణాళిక వ్యయంలో 25% నిధులను ప్రతి సంవత్సరం బీసీ ఉపప్రణాళికగా రూపొందిస్తాం.
- కేంద్ర ప్రభుత్వంలో కూడా 25% నిధులతో బీసీ ఉప ప్రణాళిక సాధనకు కృషి చేస్తాం.
- విద్య, ఉద్యోగాల్లో వెనుకబడిన తరగతులకు ఉన్న రిజర్వేషన్లను 33 1/3 శాతానికి పెంచుతాం.
- అత్యంత వెనుకబడిన తరగతుల (ఎంబీసీ) వారికి ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. చట్టసభల్లో ప్రాతినిధ్యం లేని వర్గాలకు ప్రభుత్వ నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత యిస్తాం.
- బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు మరియు అదనపు సదుపాయాలు కల్పిస్తాం.
- భవన నిర్మాణ కార్మికులకు వారి సంక్షేమ నిధి నుండి బీమా సౌకర్యం కల్పిస్తాం.
- నిర్మాణ రంగానికి సంబంధించిన బోర్డులలో, కార్పోరేషన్‌లలో సగరులకు ప్రాధాన్యం కల్పిస్తాం.
- బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఆధార్‌తో సంబంధం లేకుండా అమలు చేస్తాం. నాణ్యమైన విద్య, స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ సదుపాయాలు, కొత్త రెసిడెన్షియల్ విద్యా సంస్థలు ఏర్పాటు చేస్తాం.
- కులవృత్తులు, చేతివృత్తుల వారిని ప్రోత్సహించడానికి 'వృత్తి సముదాయాలు' అన్ని సదుపాయాలతో ఏర్పాటు చేస్తాం. వివిధ వృత్తుల పనిముట్ల ఆధునీకరణకు తగు నిధులు మంజూరు చేస్తాం.
- చిన్న,మధ్యతరహా పరిశ్రమల స్థాపనకై బీసీలకు సబ్సిడీలు మంజూరు చేస్తాం.
- స్కాలర్‌షిప్ అర్హత కోసం బీసీల ఆదాయ పరిమితిని రూ.2.5 లక్షలకు పెంచుతాం.



- అద్దె భవనాల్లో ఉన్న బీసీ హాస్టళ్లకు, రెసిడెన్షియల్ పాఠశాలలకు సొంత భవనాలు నిర్మిస్తాం..
- పెరిగే ధరల సూచీకి అనుగుణంగా హాస్టల్ భోజన ఖర్చులు, ఉపకారవేతనాలు పెంచుతాం.
- వాల్మీకి/బోయ, వడ్డెర, రజక తదితర వర్గాల వారు తమ సామాజిక హోదాలో మార్పు కోరుతున్నారు. దానిని సానుకూల ధోరణిలో పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటాం.
- సీఎ, ఐసిడబ్ల్యుఏ, ఎం.ఫిల్, పిహెచ్‌డి చేసే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇస్తాం.

## చేతివృత్తి పనివారి సంక్షేమం

- చేతివృత్తులవారి వృత్తికి అవసరమైన విద్యుత్‌లో రాయితీ
- ప్రమాదవశాత్తు మరణించిన వృత్తి పనివారికి రూ. 2 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి లక్ష రూపాయల చొప్పున దరఖాస్తు చేసుకున్న నెల రోజుల లోపలే ఆర్థిక సహాయాన్ని చెల్లింపు.
- చేతి, కుల వృత్తుల వారి ఫెడరేషన్‌లను బిసి ఫైనాన్స్ కార్పొరేషన్‌తో అనుసంధానం.
- చేతివృత్తులు, కులవృత్తులు లేని బిసి కులాలకు ఉపాధి కల్పించడానికి ప్రత్యేక పథకాలు
- 'ఆదరణ' పథకం పునరుద్ధరణ – అన్ని ప్రధాన కులవృత్తులు, చేతివృత్తుల ఆధునీకరణ. ఆధునిక పరికరాలు సరఫరా ద్వారా వృత్తి నైపుణ్యం పెంచుట.
- గ్రామీణ స్థాయిలో ఉత్పత్తి చేసే హస్తకళల తయారీలో శిక్షణను ఇస్తూ పనిముట్లు కొనుగోలుపై 50% సబ్సిడీని, సంస్థాగత రుణాలు తక్కువ వడ్డీపై సమకూర్చబడతాయి.
- అన్ని మండల కేంద్రాలలో కుల వృత్తులు, చేతివృత్తుల వారికి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేయ తలపెట్టిన "ఆధునిక అభివృద్ధి కేంద్రాల" ద్వారా నైపుణ్యాన్ని పెంచడం, అధిక ఉత్పత్తులు సాధించడానికి ప్రోత్సహించడం. ఆ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం, ఉపాధి కల్పన అవకాశాలు పెంచడం.
- బీసీ కుల వృత్తులపైన విధించిన వృత్తి పన్ను, సేవల పన్ను రద్దు.
- ప్రధాన వృత్తిదారులను "సెల్ఫ్‌హెల్ప్" గ్రూపులుగా రూపొందించి ఆర్థిక రాయితీలు అందించడం.
- అవసరమైన "వృత్తిదారులకు హౌస్-కమ్-వర్క్ షెడ్"లు ఉచితంగా ఏర్పాటు

## చేనేత వర్గాలు

- చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులు
- చేనేత సహకార సంఘాల భవనాలకు ఆస్థి పన్ను నుంచి మినహాయింపు
- జరీపై విధించిన వ్యాట్ రద్దు.
- చేనేత కార్మికుల బ్యాంకు రుణాల మాఫీ – పవర్‌లూమ్‌లపై ఉన్న రుణాలు రద్దు చేస్తాం.
- ఒక్కొక్క చేనేత కుటుంబానికి రూ.లక్ష మేరకు సంస్థాగత రుణ సౌకర్యం.
- చేనేత కార్మికులకు రూ. 1000 కోట్లతో ప్రత్యేక నిధి మరియు బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం రూ. 1000 కోట్లు కేటాయిస్తాం.
- రాష్ట్ర వ్యాప్తంగా నేత బజార్లు ఏర్పాటు చేస్తాం.
- ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తాం. వీవర్ వృద్ధాప్య పెన్షన్ నెలకు రూ. 1000కి పెంచుతాం.
- చేనేత సహకార సంస్థను పటిష్టం చేసి ముడి సరుకుల సరఫరా, మార్కెటింగ్ సౌకర్యాలను జిల్లా, డివిజన్ కేంద్రాలలో అభివృద్ధి చేస్తాం. అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ చేయడానికి ప్రయత్నం చేస్తాం.
- జిల్లాకు ఒక చేనేత పార్కును ఏర్పాటు చేసి, కార్మికులకు శిక్షణ, ఉపాధి కల్పించడం.
- సిరిసిల్ల పట్టణాన్ని ప్రత్యేక యూనిట్‌గా పరిగణించి, నూతన ప్యాకేజీతో చేనేత కార్మికులను ఆదుకోవడం.

- సిరిసిల్ల, గద్వాల, బచ్చన్నపేట, పోచంపల్లి, కొత్తకోట, ఘన్‌పూర్, వావిలాల, రాజోలి, పుట్టపాక, నారాయణపేట, రఘుపతిపేట, హుజూరాబాద్ మొదలైన ప్రాంతాల్లో ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేస్తాం.
- సగం ధరకే జనతా వస్త్రాలు-జనతా వస్త్రాల పథకం పునరుద్ధరణ
- మూతపడిన చేనేత సంఘాల పునరుద్ధరణ, బకాయిల రద్దు, మూలధన సహాయం అందించడంతో పాటు 50% సబ్సిడీతో మగ్గాలు సరఫరా
- చేనేత సొసైటీలకు 20% రాయితీపై ముడి సరుకుల సరఫరా
- మగ్గాలకు ఉచిత విద్యుత్
- చేనేత కార్మికులకు తక్కువ వడ్డీకే సంస్థాగత రుణాలు.
- రూ. 1,50,000 లతో ఉచితంగా ఇల్లు, మగ్గం షెడ్డు ఏర్పాటు.
- చేనేత వస్త్ర విక్రయాలపై 30% రిబేట్
- సబ్సిడీపై నూలు, సిల్కు, రంగులు అందించడం
- చేనేత ఉత్పత్తులపై ఆఫ్ సీజన్ సమయాల్లో రుణ సదుపాయం కల్పించి గిట్టుబాటు ధరలు వచ్చే దాకా వాటిని నిల్వ ఉంచుకునే అవకాశం కల్పించుట.



- సహకార రంగంలో ఉన్న చేనేత కార్మికులందరికీ ప్రభుత్వ పథకాలన్నింటిని అమలు చేయుట.
- సహకార సంఘాలు లేనిచోట స్వయం సహాయక గ్రూపులు ఏర్పాటు చేసి వారికి కూడా ప్రభుత్వ పథకాలు అమలు
- "త్రిఫ్ట్ ఫండ్" పథకం పునరుద్ధరణకు చర్యలు
- చేనేత పరిశ్రమల ఆధునీకరణకు ప్రత్యేక విభాగం.
- చేనేత కార్మికుల పిల్లలను చదివించేందుకు ప్రత్యేక ప్యాకేజీ, ఉచిత వైద్యం.

## గీత కార్మికులు

- రైతులకు చెల్లించవలసిన చెట్టు పన్నును గీత కార్మికునికి భారం కాకుండా ప్రభుత్వమే చెల్లించుట
- చీప్ లిక్కర్, గుడుంబా, మద్యం బెల్టు షాపులను తొలగించడం.
- హైబ్రిడ్ విత్తనాలు సరఫరా చేసి గీత చెట్లను పెంచుకొనుటకు ప్రోత్సాహం
- గీత కార్మికులు తాటితోపుల పెంపకం కోసం ఆయా గ్రామాలలోనే భూమిని ప్రత్యేకంగా కేటాయించటం
- గీత కార్మికుల ప్రయోజనాల కొరకు ఎక్సైజ్ శాఖ పరిధి నుంచి కల్లు వృత్తిని తప్పించటం.
- గీత కార్మికుల ఉపాధిని దెబ్బకొట్టిన 767 జివో రద్దు. ఈ జీవో వల్ల రద్దయిన సొసైటీల పునరుద్ధరణ
- కల్లు నుండి ఆధునాతన ఉత్పత్తులను తయారు చేయడానికి గీత కార్మికులను ప్రోత్సహించుట.

## మత్స్యకారులు

- మత్స్యకారుల పిల్లల విద్య కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు.
- జీవో 353 (మత్స్యకారులకు సబ్సిడీ ద్వారా సంస్థాగత రుణాలందించి, చేప పిల్లలు, వలలు, సైకిళ్లు, పడవలు కొనుక్కునే వెసులుబాటు) పూర్తిస్థాయిలో అమలు.
- చేపల వేటకు పడవలపై వెళ్ళే మత్స్యకారులకు 50% సబ్సిడీపై డీజిల్ సరఫరా.
- పంచాయతీరాజ్ మరియు మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను మత్స్యకార సొసైటీలకు అప్పగింత.

## గొర్రెల కాపరులు

- రైతు బజార్ల మాదిరిగా మేకలు, గొర్రెల విక్రయ బజార్లు ఏర్పాటు
- జీవో 559 (గొర్రెల కాపరులు బంజర భూములు, చెరువులు, కుంటలలో గొర్రెలు, మేకలను మేపుకునే హక్కు) అమలు.

- జీవో 1016 (రోడ్లకు ఇరువైపులా ఉండే తుమ్మకాయను గొర్రెల కాపరులు ఉపయోగించుకునే హక్కు) అమలు.
- ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి గొర్రెలకు బీమా పథకం అమలుచేయుట
- యాదవులకు, కురుమలకు, గొర్రె కాపరులకు ఉన్ని ఆధారిత వృత్తులలో ప్రాధాన్యత నిచ్చి ప్రోత్సాహకాలు, రాయితీలు కల్పించడం.
- గొర్రెల కాపరులకు రూ.2 లక్షల ఉచిత బీమా.
- గొర్రెల మేత కోసం ఆయా గ్రామాలలో భూముల కేటాయింపు.

### రజకులు

- దోభీఘాట్లకు తక్కువ టారిఫ్‌తో విద్యుత్ సరఫరా.
- దేశవ్యాప్తంగా 17 రాష్ట్రాలలో రజకులు ఎస్సీలుగా ఉన్నందున మన రాష్ట్రంలో కూడా రజకులను ఎస్సీలుగా గుర్తించుటకు చర్యలు.
- బట్టల ఇస్త్రీకి వాడే ముడి సరుకులు సబ్సిడీపై సరఫరా.
- జీవో 25 ప్రకారం జిల్లా రజక సంక్షేమ కమిటీల నిర్వహణ.
- ఆధునిక పనిముట్లను 50 శాతం సబ్సిడీతో సరఫరా.
- అవసరమైన ప్రతి గ్రామంలో దోభీఘాట్ల నిర్మాణం.
- జీవో 27 (ప్రభుత్వ రంగ సంస్థల్లో రజకులకు ఉద్యోగాలు కల్పించడానికి) అమలు.

### నాయీ బ్రాహ్మణులు

- డోలు, సన్నాయి తదితర వాయిద్య కళాకారులకు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు.
- జీవో 254 (తీర్థస్థలాలలో నాయీ బ్రాహ్మణులు తలనీలాలు, పుట్టు వెంట్రుకలు తీయడానికి హక్కు) అమలు.
- హెల్త్ క్లబ్బులను నిర్వహించుకునేటందుకు ప్రోత్సాహకాలు
- క్షౌరశాలలకు తక్కువ టారిఫ్‌తో విద్యుత్ సరఫరా.
- అధునాతన క్షౌరశాలల నిర్వహణకు శిక్షణ, 50 శాతం సబ్సిడీతో తక్కువ వడ్డీకి సంస్థాగత రుణాలు.
- జైళ్ళు, ఆసుపత్రులు, దేవస్థానాల్లో క్షురకులు, దేవాలయాల్లో వాయిద్య కళాకారుల ఉద్యోగాలను నాయీ బ్రాహ్మణులతో భర్తీ.

### ముదిరాజులు

- ప్రభుత్వ స్థలాలలో ఉన్న మైనర్ ఫల సంపదను ముదిరాజ్ కులస్థులకు కేటాయించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం.
- మైనర్ ఫల సంపదను పెంచడానికి ముదిరాజ్ కులస్థులకు ప్రభుత్వ భూములు కేటాయింపు.

### వడ్డెరలు

- వడ్డెర సొసైటీలకు క్వారీలు లీజుపైన అప్పగింత.
- వడ్డెరలకు సబ్సిడీపై క్రషర్లు, జేసీబీలు.
- వడ్డెర సోసైటీలకు వ్యాట్ పన్ను మినహాయింపు.

### స్వర్ణకారులు

- స్వర్ణకారులను పోలీస్ వేధింపుల నుండి విముక్తులను చేయడానికి 1986 పోలీస్ మెమోను జీవోగా మార్చి అమలుచేయుట.
- వృత్తిపరంగా పనిముట్లు కొనుగోలు చేయుటకు తక్కువ వడ్డీపై సంస్థాగత ఋణాల ఏర్పాటు.

### మేదరులు

- మేదరులకు సబ్సిడీపై వెదురు సరఫరా.
- మేదరులు చాలా రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీలుగా ఉన్నందున మన రాష్ట్రంలో కూడా ఎస్సీలుగా గుర్తించుటకు చర్యలు.

### కుమ్మరులు

- కుమ్మరులకు మట్టి కోసం ఆయా గ్రామాలలో భూమి కేటాయింపు.
- ఇటుక, మట్టి పైపులు, సిరమిక్స్ పైపులు, టైల్స్ మున్నగు పరిశ్రమలు, వ్యాపారానికి తక్కువ వడ్డీకి సంస్థాగత రుణాలు.

### వడ్రంగులు

- వడ్రంగి వృత్తిదారులకు ప్రభుత్వ ధరకు కలప సరఫరా.

### కమ్మరి

- కమ్మరి వృత్తిదారులకు ఆదునిక పనిముట్ల సరఫరా.

### శిల్పులు

- రాష్ట్రంలో జీర్ణావస్థలో ఉన్న దేవాలయాలను పునరుద్దరించి, శిల్పులకు ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించుట.

### దూదేకుల

- దూదేకుల వృత్తి వారికి ఆర్థిక వెసులుబాటు కొరకు తక్కువ వడ్డీకి సంస్థాగత రుణ సౌకర్యం కల్పించి ప్రోత్సహించుట.

### మేర్

- వృత్తిపరమైన శిక్షణతోపాటు, నిబంధనల ప్రకారం ప్రభుత్వ కాంట్రాక్టులను యిచ్చి ప్రోత్సహిస్తాం.

### తాపీ పనివారు

- తాపీ పనివారి నైపుణ్యాన్ని పెంచేందుకు శిక్షణ,

పనిముట్లను, సెంట్రింగ్ మెటీరియల్‌ను సరఫరా చేసి ప్రోత్సహించడం.

### గాండ్ల (తెలికల)

- గాండ్లను బిసి-బి నుండి ఎస్సీలుగా పరిగణించుటకు చర్యలు.
- గానుగల వ్యవస్థ పోయినందున నూనె మిల్లులు, నూనె వ్యాపారం కొరకు తక్కువ వడ్డీకే సంస్థాగత రుణాలు.

### పెరిక (క్షత్రియ)

- ట్రాక్టర్ల లాంటి వాహనాలు వాడకంలోకి వచ్చిన తదుపరి ధాన్యం మరియు ఇతర సరుకులు బండి ద్వారా రవాణా చేసే వృత్తి పోయిన కుటుంబాలకు ఇతర వ్యాపారాల నిమిత్తం గానీ, ట్రాక్టర్లు కొనుగోలు నిమిత్తం గానీ తక్కువ వడ్డీపై సంస్థాగత రుణాలు.

### సగర (ఉప్పర)

- బిసి-డి గ్రూపు నుంచి సగరులను తిరిగి బిసి-ఎ గా మార్చుటకు చర్యలు.
- డిపాజిట్ లేకుండా నిర్మాణ రంగంలో పనుల కేటాయింపు.
- నిర్మాణ రంగానికి సంబంధించిన కార్పొరేషన్లు/బోర్డులలో సగరులకు ప్రాధాన్యత కల్పిస్తాం.

### పూసల

- బీసీ-డి నుంచి బీసీ-ఎ గా గుర్తించుటకు చర్యలు.

### ఆరె కటిక

- బీసీ-డి నుండి ఎస్సీలుగా పరిగణించుటకు చర్యలు.
- మండల కేంద్రాలలో ఆధునిక కబేలాల నిర్మాణం, పాత కబేలాల ఆధునీకరణ చేసి వాటి నిర్వహణను ఆర్యకటిక సంఘాలకు అప్పగించుట.

### కురుబ, కురుమ, కురువ

- వీరిని బీసీ-బి నుండి ఎస్టీలుగా గుర్తించుటకు చర్యలు.

### వాల్మీకి (బోయ)

- రాష్ట్రంలోని వాల్మీకి (బోయ) లందరినీ ఎస్టీలుగా గుర్తించడంలో ప్రస్తుతం ఉన్న ప్రాంతీయ విభేదాలను తొలగించడానికి తెలుగుదేశంపార్టీ కట్టుబడి ఉంది.
- ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాల్లోని వాల్మీకి (బోయ)లను ఎస్టీలుగా గుర్తించడానికి అవసరమైన చర్యలు.

### పద్మశాలి

- పద్మశాలీలను బీసీ-బి నుంచి బీసీ-ఎ గా గుర్తించుటకు చర్యలు.





# షెడ్యూల్డ్ కులాల సంక్షేమం

**షెడ్యూల్డు కులాల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి ప్రత్యేక శ్రద్ధ వహించింది. అందులో భాగంగానే గృహ నిర్మాణం, నిరుపేదలకు భూపంపిణీ, అన్ని సంక్షేమ కార్యక్రమాల్లో 50% వరకు షెడ్యూల్డు కులాలకు కేటాయించడం జరిగింది. ఎస్.సి. ఉద్యోగస్తులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ సౌకర్యం దేశంలోనే మొట్టమొదటి సారిగా ప్రవేశపెట్టింది తెలుగుదేశం ప్రభుత్వమే.**

షెడ్యూలు కులాల వారికి నాణ్యమైన విద్య అందించే నిమిత్తం 294 రెసిడెన్షియల్ పాఠశాలలు తెలుగుదేశం హయాంలో స్థాపించబడ్డాయి. మొదటిసారిగా జస్టిస్ పున్నయ్య కమిషన్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ పర్యవేక్షణకు నియమించాం. లోక్‌సభ స్పీకర్‌గా, శాసనసభ స్పీకర్‌గా షెడ్యూల్డు కులాలకు చెందిన వారికి అవకాశం కల్పించాం.

- షెడ్యూల్డ్ కులాలకు వార్షిక ఆదాయ పరిమితి లేకుండా స్కాలర్‌షిప్ అందించబడుతుంది.
- ఐఎస్‌బి, నల్సార్ లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ప్రవేశం లభించిన వారికి పూర్తి స్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కల్పిస్తాం.
- హాస్టల్ మెస్ ఛార్జీలను ధరల సూచిక అనుగుణంగా ఎప్పటికప్పుడు సవరించడం జరుగుతుంది.
- ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టాన్ని 100% సక్రమంగా అమలుచేస్తాం. అమలు చేయని వారిని, అతిక్రమించే వారిని శిక్షిస్తాం. షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థను బలోపేతం చేస్తాం.



- షెడ్యూల్డ్ కులాలకు ప్రత్యేక కమిషన్ నియమిస్తాం.
- పరిశ్రమల పేరుతో దళితుల దగ్గర నుంచి స్వాధీనం చేసుకున్న అసైన్డ్ భూముల వివరాలను సేకరించి దళితులకు న్యాయం చేస్తాం. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సవరించిన అసైన్డ్ భూముల చట్టాన్ని సమీక్షిస్తాం.
- బ్యాక్‌లాగ్ పోస్టులన్నీ 6 నెలల కాలంలో అభ్యర్థులు అందుబాటులో ఉంటే భర్తీ చేస్తాం. అవసరమైన శిక్షణ ఇప్పించి అన్ని పోస్టులు భర్తీ చేస్తాం.
- అన్ని షెడ్యూల్డ్ కులాల కాలనీలలో సిమెంటు రోడ్ల నిర్మాణం పూర్తిచేస్తాం.
- భూమి లేని షెడ్యూల్డ్ కులాల వారికి భూమి కొనుగోలు పథకం షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ద్వారా పటిష్టంగా అమలు చేస్తాం.
- ప్రతి జిల్లాలో ఒక ప్రత్యేక ఇండస్ట్రియల్ ఎస్టేట్‌ను స్థాపించి, షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఔత్సాహికులకు పరిశ్రమలు స్థాపించే సౌకర్యాలు కల్పిస్తాం.
- షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఔత్సాహికులకు పరిశ్రమల స్థాపనకు రూ.5 కోట్ల పెట్టుబడి వరకు వడ్డీ లేని రుణ సౌకర్యం కల్పిస్తాం. వెంచర్ కాపిటల్ సౌకర్యాన్ని "ఎంఎస్ఎంఇ" రంగానికి విస్తరిస్తాం.
- సీఏ, కంపెనీ సెక్రటరీలాంటి కోర్సుల్లో ప్రవేశానికి షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణా సంస్థలను స్థాపిస్తాం.
- సీఏ, ఐసిడబ్ల్యుఏ, పిహెచ్‌డి, ఎంఫిల్ చదువులకు స్కాలర్‌షిప్ అందిస్తాం.

# షెడ్యూల్డ్ తెగల సంక్షేమం

గిరిజనులు రాష్ట్రంలో అన్ని కీలక వికాస సూచికలలో అత్యంత వెనుకబడిన వర్గం. మైదాన ప్రాంతాలలోను, అటవీ ప్రాంతాలలోను, ఏజెన్సీ ఏరియాలలోను గిరిజనులు కనీస సౌకర్యాలు లేక విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో బాగా వెనుకబడి ఉన్నారు. గిరిజనుల సంక్షేమానికి ఈ క్రింద ప్రకటించిన విధానాలన్నీ అమలు చేస్తాం.

- జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకొని గిరిజన జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తాం.
- 50 సం॥ల వయస్సు కలిగిన పేద గిరిజనులకు రూ. 1000 పింఛన్ పథకాన్ని వర్తింపచేస్తాం.
- ప్రతి గిరిజన కుటుంబానికి డయేరియా, మలేరియా, డెంగీ లాంటి అన్ని రకాల జబ్బులకు ఆరోగ్య బీమా పథకాన్ని వర్తింపచేస్తాం. ఐటిడిఏలను పటిష్ట పరుస్తాం. ఐటిడిఏ స్థాయిలో ప్రత్యేకంగా డీఎం అండ్ హెచ్‌ఓ నియమిస్తాం. అదనంగా ఆసుపత్రులను ఏర్పాటు చేస్తాం.
- గిరిజన పిల్లలకు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తాం.
- ఇల్లులేని గిరిజనులకు రూ. 1,50,000/-లతో ఉచితంగా ఇల్లు నిర్మించి ఇస్తాం.
- భూమిలేని గిరిజన కుటుంబాలకు 2 ఎకరాల భూమిని ట్రైకార్ సంస్థ ద్వారా కొనుగోలు చేసి ఇస్తాం.
- గిరిజన తండాలు / గూడెంలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. మారుమూల గిరిజన తండాలు/గూడేల్లో సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తాం.



- గిరిజన అమ్మాయి వివాహానికి రూ. 50,000/- ఆర్థిక సహాయం చేస్తాం.
- గిరిజన జనాభా ప్రాతిపదికన ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులలో అవకాశం కల్పిస్తాం.
- ప్రతి జిల్లాలో గిరిజన భవన్ నిర్మిస్తాం.
- గిరిజన యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశం కల్పిస్తాం. ఉద్యోగం లేని వారికి నిరుద్యోగ భృతి కల్పిస్తాం.
- గిరిజన ప్రత్యేక చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తాం.
- గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ, గిరిజన ఆలయాలలో పూజారులకు నెలకు రూ. 5,000/-ల గౌరవ వేతనం చెల్లిస్తాం.
- గిరిజన ఉపప్రణాళిక నిధులను వారి అభివృద్ధికే ఖర్చు చేస్తాం - ఉల్లంఘించిన వారిని శిక్షిస్తాం.
- గిరిజన ప్రాంతాలలో ఉన్న ప్రకృతి సంపదపై గిరిజనులకు హక్కులు కల్పించి, వారికి ఆర్థిక సహాయం మరియు మార్కెట్ సదుపాయం కల్పిస్తాం.
- ప్రతి యూనివర్సిటీలోనూ, ఇతర సంస్థల పాలక మండళ్ళలో ఎస్.టి. లకు ప్రాతినిధ్యం కల్పిస్తాం.
- గిరిజనుల వ్యవసాయ అభివృద్ధి కొరకు, ఇరిగేషన్ సౌకర్యం ప్రభుత్వపరంగా కల్పిస్తాం.
- గిరిజనులు పారిశ్రామిక రంగంలో ఎదిగేందుకు కావలసిన అన్ని అవకాశాలు కల్పిస్తాం.
- గిరిజనులకు రూ. 5 లక్షల రుణము పూచీకత్తు లేకుండా ట్రైకార్ ద్వారా ఇప్పించే ఏర్పాట్లు చేస్తాం.
- గిరిజనులకు ప్రత్యేకంగా ఒక కమిషన్‌ను నియమిస్తాం.
- రాష్ట్రంలో ఒక గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం.
- 500 జనాభా కలిగిన తండాలను పంచాయితీలుగా మారుస్తాం.

# మైనారిటీ వర్గాల సంక్షేమం

రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో మైనారిటీలు కూడా భాగస్వాములు కావాలి. అందుకు విద్యా రంగంలో మిగతా వర్గాలతో సమానంగా మైనారిటీలు అభివృద్ధి చెందాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలి. సెక్యులర్ భావాలు కలిగిన తెలుగుదేశంపార్టీ అన్ని వర్గాల, మతాల, కులాల మనోభావాలను గౌరవిస్తుంది. ఆయా వర్గాల దేవస్థానాలు, ప్రార్థనా మందిరాలు, వాటి ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది.

మత విద్వేషాలు, అలజడులు జరగకుండా శాంతి భద్రతలను పకడ్బందీగా కాపాడడం తెలుగుదేశంపార్టీ విధానం.

మైనారిటీల ప్రాణ, మాన, ఆస్తులకు రక్షణ కల్పించడమే కాకుండా మైనారిటీల ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ, భాష, రాజకీయ, మతపరమైన పురోభివృద్ధికి తెలుగుదేశంపార్టీ కట్టుబడి ఉంటుంది.

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం 4 జిల్లాల్లో రెసిడెన్షియల్ ఉర్దూ మీడియం పాఠశాలలు, ఐటీఐ కాలేజీలు, 1200 ఉర్దూ టీచర్ల పోస్టులను ప్రత్యేక డీయస్సీ ద్వారా భర్తీచేసి వారి విద్యా వికాసానికి పాటుపడడం జరిగింది.

హజ్ యాత్రికుల సౌకర్యార్థం హైదరాబాద్‌లో రూ.10 కోట్ల ఖర్చుతో హజ్ భవనం నిర్మించాం. హైదరాబాద్ నుంచి నేరుగా మక్కా వెళ్ళేందుకు విమాన సౌకర్యం కల్పించాము.



ఇదివరకు ప్రకటించిన విధంగా జిల్లావారీ ముస్లింల దామాషా ప్రకారం బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తాం.

ముస్లింలకు ప్రతిపాదించిన రిజర్వేషన్ సౌకర్యం అమలుజరిపేందుకు తెలుగుదేశంపార్టీ కృషి చేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించే ప్రక్రియను చట్టపరంగా సాధించుటకు కృషి చేస్తాం.

జస్టిస్ రంగనాథ్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా అన్ని విద్యా సంస్థలలో ముస్లిం విద్యార్థులకు సీట్లు కేటాయిస్తాం. సచార్ కమిటీ సిఫార్సులను అమలు చేస్తాం. ఉన్నత విద్య చదివే వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ సదుపాయం కల్పిస్తాం.

మైనారిటీలకు చెందిన అన్ని ఆస్తులకు (వక్ఫ్ ఆస్తులు, చర్చిల ఆస్తులు) సంబంధించిన రికార్డులను తయారుచేసి వాటిని పరిరక్షించడం జరుగుతుంది. వక్ఫ్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేస్తాం.

## మైనార్టీల ఆర్థిక వృద్ధికి సహకారం

నిరుద్యోగులైన ముస్లిం యువతకు స్వయం ఉపాధి కొరకు వడ్డీ లేని రుణాలను రూ. 5 లక్షల వరకు మంజూరు చేస్తాం.

పేద, మధ్యతరగతి ముస్లింలకు వ్యాపార అభివృద్ధి కొరకు రూ.1,00,000 వరకు వడ్డీలేని రుణాలు 50% సబ్సిడీతో బ్యాంకులతో నిమిత్తం లేకుండా మైనారిటీస్ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయిస్తాం.

వడ్డీలేని ఇస్లామిక్ బ్యాంకింగ్ విధానాన్ని రాష్ట్రంలో ప్రోత్సహించి ముస్లిం వర్గాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించేందుకు కృషి చేస్తాం.

మధ్యలో చదువు ఆపేసిన యువతకు ప్లంబింగ్, ఎలక్ట్రీషియన్, వెల్డింగ్, పెయింటింగ్ వంటి వృత్తులలో ఉచితంగా శిక్షణ ఇస్తాం, స్టయిఫండ్ అందిస్తాం, సొంతంగా వృత్తి చేసుకునేలా ఉచితంగా పనిముట్లు అందజేస్తాం.

ముస్లిం మహిళల కొరకు ప్రత్యేక స్వయం సహాయక (డ్వాక్రా) గ్రూపులను ఏర్పరచి వారిలో ఒక్కొక్కరికి రూ.5000 ప్రభుత్వ పరంగా గ్రాంటు అందించి ప్రోత్సహిస్తాం.

ముస్లిం మహిళలకు టైలరింగ్, ఎంబ్రాయిడరీ, కొవ్వొత్తుల తయారీ, కాగితపు సంచులు/బ్యాగుల తయారీలో స్వయం ఉపాధికి శిక్షణ ఇచ్చి వారిని ప్రోత్సహిస్తాం.

పేద ముస్లిం వర్గాలకు చెందిన అమ్మాయిల వివాహాల సందర్భంగా రూ. 50,000 విలువ చేసే కుటుంబ అవసర సామాగ్రిని అందిస్తాం.

ముస్లిం బాలికలు మరియు మహిళలకు కెజీ నుండి పిజీ వరకు ఉచిత విద్యను అందిస్తాం.

ముస్లిం వర్గాలకు వృత్తి విద్య, ఉన్నత విద్య, సాంకేతిక విద్య కోర్సులలో పూర్తిగా ఫీజు రీయింబర్స్‌మెంట్ సదుపాయం కల్పిస్తాం.

ముస్లిం విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలు స్థాపిస్తాం.

ఉర్దూ, అరబ్బీ మదర్సాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు, స్కాలర్‌షిప్‌లు ఇస్తాం, వారికి అవసరమైన దుస్తులు ఉచితంగా పంపిణీ చేయిస్తాం.

ఖాళీగా ఉన్న ఉర్దూ టీచర్ల పోస్టులను ప్రతి సంవత్సరం ప్రత్యేక డి.యస్‌సి. నిర్వహించి ఎప్పటికప్పుడు భర్తీ చేస్తాం.

రాష్ట్రంలో అవసరమైన చోట్ల మసీదుల నిర్మాణం మరియు మరమ్మత్తుల కొరకు రూ.5 లక్షల వరకు వక్ఫ్ బోర్డు ద్వారాఆర్థిక సహాయం అందిస్తాం.

ఆదాయం లేని మసీదులలో ఇమామ్/మౌజన్‌కు నెలసరి రూ. 5000 - రూ.3000 ప్రతి నెలా గౌరవ వేతనాలు అందిస్తాం.

కబ్రిస్థాన్ (శ్మశాన వాటికలు) కొరత ఉన్నచోట అవసరమైన మేరకు ప్రభుత్వ / ప్రైవేటు స్థలాలను కేటాయించి కొరత లేకుండా చేస్తాం.

ఆక్రమణ, అన్యాక్రాంతం అయిన వక్ఫ్ ఆస్తులను చట్టబద్ధంగా తిరిగి రాబట్టే గట్టి చర్యలు చేపడతాం.

స్థానిక సంస్థల ఎన్నికలలో ముస్లిం వర్గాలకు దామాషా పద్ధతిలో రిజర్వేషన్ కల్పించే విధంగా చట్టపరంగా తగు చర్యలు చేపడతాం.

## ఇతర అంశాలలో ప్రోత్సాహం

అవసరం మేరకు ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు ముస్లింలకు కేటాయించి ఆయా ప్రాంతాల వారి జనాభా ప్రాతిపదికకు అనుగుణంగా ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయిస్తాం.

షాదీఖానా సౌలభ్యం లేని చోట ప్రభుత్వ స్థలం కేటాయించి షాదీఖానాలు నిర్మిస్తాం.

ఇస్లామిక్ బ్యాంకింగ్ విధానాన్ని రాష్ట్రంలో ప్రోత్సహించి తద్వారా ముస్లిం వర్గాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించుటకు కృషి చేస్తాం.

## క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమం

కబ్జాదారుల నుండి పేద క్రిస్టియన్‌లు, బలహీన వర్గాల భూములను కాపాడతాం.

క్రైస్తవ సంస్థల ఆస్తులకు పూర్తి రక్షణ కల్పించి, రెవెన్యూ రికార్డులలో వివరాలు పొందుపరచి అక్రమ రిజిస్ట్రేషన్ లేకుండా చేస్తాం.

దళిత క్రైస్తవులను ఎస్సీల్లోకి చేర్చటానికి చర్యలు చేపడతాం. గ్రామీణ ప్రాంతాలలోని చర్చిలు మరియు శ్మశాన వాటికలలో నీటి సౌకర్యం కల్పిస్తాం. శ్మశానం కొరకు స్థలాన్ని కేటాయిస్తాం.

బెత్లహామ్‌ను సందర్శించే క్రిస్టియన్‌ల ప్రయాణ ఛార్జీల్లో రాయితీ కల్పిస్తాం.

క్రైస్తవులు నిర్వహించే వృద్ధుల, అనాథ పిల్లల ఆశ్రమాలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటాం.

పేద విద్యార్థులకు, వృద్ధులకు, అనాథ క్రైస్తవుల సహాయం కొరకు నిధులు కేటాయిస్తాం.

క్రిస్టియన్ కమ్యూనిటీ హాళ్లను నిర్మిస్తాం..

## ఇతర మైనారిటీ వర్గాల ప్రయోజనాలు

జైన్‌లు, సిక్కులు, పార్శీలు మరియు ఇతర మైనారిటీ వర్గాల ప్రయోజనాలను కాపాడే విధంగా ప్రత్యేక చర్యలు చేపడతాం.

## ఆర్థికంగా వెనుకబడిన ఇతర అగ్రవర్ణాల సంక్షేమం

- రాష్ట్రంలో అగ్రవర్ణాలకు చెందిన చాలా కుటుంబాలు విద్య, ఆర్థిక రంగాలలో వెనుకబడి పేదరికంలో ఉన్నాయి. వారి విద్యాభివృద్ధికి ఇతర వెనుకబడిన వర్గాలతో సమానంగా స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ వసతి కల్పించి మెరిట్ విద్యార్థులందరినీ ప్రోత్సహిస్తాం.
- పేదరిక నిర్మూలన కార్యక్రమాలలో, మహిళా సాధికారతలో, పక్కా గృహ నిర్మాణ పథకంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తాం. అగ్రవర్ణాలలో పేదలకు విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తాం.

## బ్రాహ్మణుల సంక్షేమం

**ఒకప్పుడు సమాజంలో ఎంతో ఉన్నత స్థానంలో ఉన్నప్పటికీ, పరిణామ క్రమంలో చాలా బ్రాహ్మణ కుటుంబాలు ప్రస్తుతం కటిక పేదరికంలో ఉన్నాయన్నది వాస్తవం. ఆర్థికంగా వెనుకబడిన ఈ కుటుంబాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ "వస్తున్నా మీకోసం" పాదయాత్రలో డిక్లరేషన్ చేసింది. ఈ డిక్లరేషను అమలు చేస్తామని హామీ యిస్తున్నాము. బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం సుమారు రూ.500 కోట్లతో 'బ్రాహ్మణ నిధి' ఏర్పాటు చేస్తాం.**

- ఆయా దేవాలయాల పరిస్థితినిబట్టి పూజారులకు గౌరవ వేతనం ఇస్తాం. ఆర్థిక స్తోమత లేని దేవాలయాల్లో పూజా కైంకర్యాలు నిర్వహిస్తున్న పూజారులకు నెలకు రూ.5000 గౌరవ వేతనం ఇస్తాం.
- 60 సం.లు దాటిన పేద బ్రాహ్మణులకు 'ఆయుష్మాన్ భవ' కింద నెలకు రూ.1000 పింఛన్ ఇస్తాం.
- రాష్ట్రంలోని అర్హులైన పేద బ్రాహ్మణులకు ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇస్తాం.
- శివార్చకులను బిసి(డి) కింద గుర్తిస్తూ చట్ట సవరణలు చేస్తాం.
- దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు, ఇతర సేవకులకు యినాం భూములు వారు సర్వీసు చేసినంత వరకు సాగు చేసుకుని అనుభవించే హక్కును కొనసాగిస్తాం.
- దేవాలయాల్లో పనిచేస్తున్న పూజారులకు పదవీ విరమణ ఉండదు.
- నామినేటెడ్ పోస్టుల భర్తీలో బ్రాహ్మణులకు సముచిత ప్రాధాన్యం యిస్తాం.
- విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యాలకై ప్రస్తుతం ఉన్న వార్షికాదాయం పరిమితిని రూ. లక్ష నుంచి రూ. 3 లక్షలకు పెంచుతాం.
- దేవాలయాలకు చెందిన ఆస్తులను పరిరక్షిస్తాం. దేవాలయాల ఆస్తుల నుండి రావల్సిన ఆదాయాన్ని సక్రమంగా వసూలుచేసి దేవాలయ అభివృద్ధికి, సిబ్బంది సంక్షేమానికి వినియోగిస్తాం.

## వికలాంగుల సంక్షేమం

**వికలాంగులకు ప్రతి నెలా రూ.1500 వరకు పెన్షన్ ఇస్తాం. ఉద్యోగాలలో 3% రిజర్వేషన్ పటిష్టంగా అమలు చేస్తాం. రాష్ట్రంలో తిరిగి "చేయూత" పథకాన్ని పునరుద్ధరించి వికలాంగులకు ప్రోత్సాహకాలు అందజేస్తాం.**

- కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎన్‌హెచ్‌ఎఫ్‌డీసీ ద్వారా నిరుద్యోగులైన వికలాంగులకు సంస్థాగత రుణాలు అందించేవిధంగా చర్యలు తీసుకుంటాం.
- రాష్ట్రంలో వికలాంగులకు కూడా ప్రత్యేకంగా కమిషన్ ఏర్పాటు చేస్తాం.
- వికలాంగుల సంక్షేమ బడ్జెట్ రూ.200 కోట్లకు పెంచుతాం.
- ప్రతి జిల్లాకు ఒక వికలాంగుల హాస్టల్ ఏర్పాటు చేస్తాం.
- ప్రతి జిల్లాలో అంధ విద్యార్థులకు / విద్యార్థినులకు ఒక రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేస్తాం.
- వికలాంగులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తాం.
- వికలాంగులను వివాహమాడేవారికి ప్రోత్సాహకాలు యిస్తాం.
- అంగవైకల్య నివారణ కోసం 'ఎన్.టి.ఆర్. ఆరోగ్య పథకం' ప్రవేశపెడతాం.
- రాష్ట్రంలో వికలాంగులకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేస్తాం.
- వికలాంగులకు, అంధులకు బ్యారియర్ ఫ్రీ సౌకర్యాలు అన్ని ప్రభుత్వ, పబ్లిక్, ప్రైవేటు సంస్థల్లో కల్పిస్తాం.

# ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం

ప్రభుత్వ నిర్ణయాలను/కార్యక్రమాలను అమలు చేసే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంటుంది. అధికార యంత్రాంగం సమర్థవంతంగా సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరుతాయి. ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలంటే ప్రభుత్వ యంత్రాంగం సహకారం ఎంతైనా అవసరం.

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాన భాగస్వామిగా భావించి ప్రభుత్వ ఉద్యోగులను తమ కుటుంబ సభ్యులుగా గౌరవిస్తుంది.

ప్రభుత్వ యంత్రాంగం సంతోషంగా, గౌరవప్రదంగా పనిచేసేందుకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తాం.

ప్రభుత్వ యంత్రాంగం 'ప్రో' యాక్టివ్‌గా పనిచేసేందుకు ఈ క్రింది హామీలను ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటిస్తున్నది.

- ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాలకు పెంచుతాం.
- ఉద్యోగస్తులకు 5 రోజుల పని దినాల విధానాన్ని అమలు చేస్తాం.
- ప్రభుత్వం నియమించిన పే రివిజన్ కమిషన్ సిఫారసులు యిచ్చిన వెంటనే యథాతథంగా అమలుచేస్తాం.
- ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వీలైనంత త్వరగా భర్తీ చేస్తాం.
- ఉద్యోగుల బదిలీలకు పారదర్శకంగా కౌన్సిలింగ్ విధానం ప్రవేశపెడతాం.
- ఉద్యోగుల సర్వీసు కాలంలో కనీసం మూడు ప్రమోషన్లు వచ్చే విధంగా విధాన రూపకల్పన జరుగుతుంది.
- ప్రభుత్వ యంత్రాంగం పనితీరు మెరుగుపరిచేందుకు కావలసిన వనరులు, వసతులు, శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం, సమకూరుస్తాం.
- హోంగార్డులు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యా వాలంటీర్లు మొదలైన సిబ్బందిని క్రమబద్ధీకరించేందుకు తీసుకోవలసిన చర్యలను పరిశీలిస్తాం.
- ఐకేపీ, ఎన్ఆర్ఈజీయస్, ఆర్టీసీ, విద్యుత్, వైద్య, ఆరోగ్య మొదలైన ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించేందుకు తీసుకొనవలసిన చర్యలు పరిశీలిస్తాం.
- మహిళా ఉద్యోగినులకు పనిచేసే ప్రదేశాల్లో కావలసిన అన్ని సౌకర్యాలు, భద్రత కల్పిస్తాం.
- ఉద్యోగుల పెన్షనర్ల వైద్య, ఆరోగ్య అవసరాల నిమిత్తం అమలులో ఉన్న పథకాలను పరిశీలించి మెరుగైన సౌకర్యాల కల్పనకు, క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ కొరకు హెల్త్ కార్డులు ఇస్తాం.
- ఉద్యోగులు పదవీ విరమణ సమయానికి ఒక ఇల్లు ఉండే విధంగా అందుబాటులో ఉన్న అన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను కేటాయిస్తాం. తక్కువ వడ్డీతో ఇంటి నిర్మాణానికి రుణ సౌకర్యాన్ని కల్పిస్తాం.
- ఉద్యోగులకు ప్రయాణ ఛార్జీల్లో రాయితీలు పెంచుతాం.
- రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను రిటైర్మెంట్ రోజునే అందించే ఏర్పాటు చేస్తాం.

## ప్రభుత్వ పింఛనుదారుల సంక్షేమం

- పెరుగుతున్న పెన్షన్‌దారుల వయసును బట్టి నెలసరి పెన్షన్ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వ పెన్షన్ విధానాలకు అనుగుణంగా అమలు చేస్తాం.
- పెరిగిన ధరల సూచికలకు అనుగుణంగా పెన్షనర్ల జీవన ప్రమాణాలను పరిగణలోకి తీసుకుని వృద్ధాప్యంలో ప్రశాంత జీవితం గడపడానికి ప్రస్తుతం ఉన్న పెన్షన్ విధానాన్ని సమగ్రంగా మార్పు చేస్తాం.

  65-70 సంవత్సరాలు - 10% రివైజ్డ్ పెన్షన్

  70-75 సంవత్సరాలు - 20% రివైజ్డ్ పెన్షన్

  75-80 సంవత్సరాలు - 30% రివైజ్డ్ పెన్షన్

  80-85 సంవత్సరాలు - 40% రివైజ్డ్ పెన్షన్

  85-90 సంవత్సరాలు - 50% రివైజ్డ్ పెన్షన్

  90-95 సంవత్సరాలు - 60% రివైజ్డ్ పెన్షన్

  99-100 సంవత్సరాలు - 80% రివైజ్డ్ పెన్షన్

  100 సంవత్సరాలు తరువాత 100% పెన్షన్
- పెన్షనర్ల వైద్య ఆరోగ్య ఖర్చులు సర్వీసులో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కల్పిస్తాం.
- పెన్షనర్లకు మెరుగైన క్యాష్‌లెస్ మెడికల్ ట్రీట్‌మెంట్ పథకాన్ని అమలు చేస్తాం.
- ప్రభుత్వ పెన్షనర్ల జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి సంఘాలకు గుర్తింపు ఇచ్చి వేతన సవరణ తదితర అంశాలలో వారి సలహాలను తీసుకుంటాం.

# ప్రైవేటురంగ ఉద్యోగుల సంక్షేమం

- కార్మిక చట్టాల కింద పని సమయాన్ని సమాన వేతనాలను క్రమబద్ధీకరించి కనీస వేతన చట్టాన్ని అమలుచేస్తాం.
- పనిచేసే ప్రదేశాల్లో సిబ్బంది రక్షణ (సేఫ్టీ) కోసం కావలసిన అన్ని చర్యలు ప్రైవేటురంగ సంస్థలు తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటాం.
- రాత్రిపూట పనిచేసే మహిళా ఉద్యోగుల పనివేళలు, వసతులు, రవాణా సౌకర్యాలు, భద్రత కొరకు ప్రత్యేక కార్యాచరణ, యంత్రాంగం రూపొందిస్తాం
- అప్రెంటిస్‌ల అవకాశాన్ని ఎక్కువగా పెంచి నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో శిక్షణతో కూడిన ఉద్యోగావకాశాలను కల్పిస్తాం.
- పియఫ్ నిబంధనల అమలు కట్టుదిట్టం చేసి, రిటైర్‌మెంట్ తర్వాత పెన్షన్ పొందేలా చర్యలు తీసుకొంటాం.

# అసంఘటిత కార్మికుల సంక్షేమం

- హమాలీలు, రిక్షా కార్మికులు, ఆటో రిక్షా, ట్యాక్సీ, లారీ డ్రైవర్లు, క్లీనర్స్, భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ ఇప్పిస్తాం. గౌరవంగా బ్రతికేందుకు, చేసే పనికి కావలసిన లైసెన్స్‌లు/గుర్తింపు కార్డులు అందిస్తాం. ప్రమాద బీమా రక్షణ కల్పిస్తాం. డ్రైవింగ్ లైసెన్సుల కనీస విద్యార్హతను సవరిస్తాం.
- వారికి సంబంధించిన ప్రభుత్వ, ప్రైవేటు సేవలు "ఈ-సేవ" పరిధిలోకి తెచ్చి మెరుగైన సేవలు/సౌకర్యాలు అందిస్తాం.
- లారీ, ట్యాక్సీ, ఆటో డ్రైవర్లకు వడ్డీలేని రుణాలిచ్చి వాహనాలు కొనుగోలు చేసే ఏర్పాటు చేస్తాం.
- పేదలకు, కార్మికులకు ఒక రూపాయికే టిఫిన్, రూ. 5కే భోజనం సరఫరా కొరకు "అన్న ఎన్టీఆర్" క్యాంటిన్‌లు ఏర్పాటు.
- సోషల్ సెక్యూరిటీ, ఆరోగ్య బీమా పథకాలను ప్రవేశపెడతాం.
- పట్టణ ప్రాంతాలలో తోపుడుబండ్లు, హాకర్లు, ప్రభుత్వ యంత్రాంగం చేతుల్లో ఇబ్బందులు పడకుండా లైసెన్సింగ్/గుర్తింపు కార్డులు ఇచ్చి వారికి అనువైన ప్రదేశాలను (ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా) కేటాయిస్తాం.
- చిన్న వ్యాపారాలను అభివృద్ధి చేసుకునేందుకు బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణ సౌకర్యం కల్పిస్తాం.
- అన్ని పట్టణ ప్రాంతాల్లో అడ్డా కూలీల కోసం వెయిటింగ్ షెడ్స్, రెస్ట్ రూమ్స్ నిర్మిస్తాం.
- బీడీ కార్మికులకు, చేనేత కార్మికులకు ప్రత్యేక వైద్య సదుపాయాలు కల్పించేందుకు బీమా పథకాన్ని ప్రవేశపెడతాం.
- ప్రమాదకరమైన వృత్తుల్లో ఉండే కార్మికులకు (క్వారీలు వగైరా) రక్షణ / బీమా పథకం కల్పించబడుతుంది.
- గుర్తింపబడిన కూలీల అడ్డాల దగ్గర, రిక్షా, ఆటో, ట్యాక్సీ, లారీ పార్కింగ్ ప్రదేశాలలో శౌచాలయాల కాంప్లెక్సులు, రాయితీతో క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం.
- పేపర్ బాయ్స్, మిల్క్ వెండర్స్, ఫుట్‌పాత్ సెల్లర్స్‌కు టూ వీలర్స్ కొనుగోలు చేసుకోవడానికి వడ్డీలేని రుణాలు అందిస్తాం.
- లారీ, టాక్సి, ఆటోడ్రైవర్లకు రూ. 5 లక్షల వరకు ఉచిత ఇన్స్యూరెన్స్ కవరేజ్ కల్పిస్తాం.
- ఎంజీయస్ఆర్ఈజీయస్ మరియు ఇతర ఉపాధి హామీ పథకాలను, కమ్యూనిటీ ఆస్తులను కల్పించడానికి వాడతాము.
- ఎంజీయస్ఆర్ఈజీయస్ కింద సొంత ఊరిలోనే ఉపాధి కల్పించే దిశగా వ్యవసాయంతో అనుసంధానం చేస్తూ గ్రామాలలో చెరువులలో పూడికతీత పనులతోపాటుగా కొత్త చెరువులను నిర్మిస్తాం.

# వయోవృద్ధులు / పింఛనుదార్ల సంక్షేమం

వయోవృద్ధులను గౌరవించడం తెలుగుదేశం బాధ్యతగా స్వీకరిస్తున్నది. వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి, సౌకర్యాలు కల్పించి వారి శేషజీవితం ఆనందంగానూ సమాజానికి ఉపయోగకరంగానూ, ఉండేందుకు తెలుగుదేశం కృషి చేస్తుంది.

- ✦ 60 సంవత్సరాలు దాటిన పేద వృద్ధులకు నెలకు రూ.1000ల పెన్షన్ మంజూరు చేస్తాం.
- ✦ సీనియర్ సిటిజన్లకు ప్రతి నియోజకవర్గంలో ఒక వృద్ధాశ్రమం నిర్మిస్తాం.
- ✦ సీనియర్ సిటిజన్లకు హెల్త్ ఇన్స్యూరెన్స్ పథకాన్ని ప్రవేశపెడతాం.
- ✦ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణ ఛార్జీలో 50% రాయితీ కల్పిస్తాం. ప్రతి బస్సులో రెండు సీట్లు వృద్ధులకు కేటాయిస్తాం.
- ✦ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్ యాక్ట్ 2007ను తక్షణమే అమలు చేస్తాం. వృద్ధులకు చేయూతనిచ్చే "ఆసరా" పథకాన్ని రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో అమలు చేస్తాం.
- ✦ సీనియర్ సిటిజన్లకు సంబంధించిన జాతీయ విధానానికి సరిపడా నిధులు కేటాయించి అమలు చేస్తాం.
- ✦ 60 నుంచి 80 సంవత్సరాల వయస్సు వారికి రూ.5 లక్షల వరకు ఇన్‌కమ్‌టాక్స్ పరిధిని పెంచమని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తాం.



# న్యాయవాదులకు ప్రోత్సాహం

- న్యాయవాదుల సంక్షేమ నిధి నుండి ప్రతి ఒక్క న్యాయవాదికి డెత్ బెనిఫిట్‌ను రూ. 6లక్షల వరకు పెంచే అంశం పరిశీలన.
- మెడికల్ బెనిఫిట్ సంవత్సరానికి ప్రస్తుతం ఉన్న రూ. 40వేల నుండి రూ. 2లక్షలకు పెంచే విషయం పరిశీలన
- జూనియర్ న్యాయవాదుల కొరకు స్టైఫండ్ విధానాన్ని ప్రవేశపెట్టుట; ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల స్టైఫండ్‌ను రూ. 3వేల వరకు పెంచే ఆలోచన.
- ఎస్సీ, ఎస్టీ, బీసీ జూనియర్ న్యాయవాదులకు వృత్తిలో నిలదొక్కుకొనుటకు నిపుణులతో ప్రత్యేక శిక్షణ ప్రభుత్వ పరంగా ఇచ్చే విధంగా ఏర్పాటు చేస్తాం. ఇందు కొరకు ప్రత్యేకంగా న్యాయవాదులకు ఒక అకాడమీని ఏర్పాటు చేస్తాం.
- ఎండోమెంట్ ట్రస్ట్‌బోర్డ్స్, అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ తదితర కమిటీలలో నామినేటెడ్ పోస్టుల భర్తీలో ఒక న్యాయవాదికి స్థానం కల్పిస్తాం.
- జూనియర్ న్యాయవాదుల కొరకు లైబ్రరీ ఫండ్ ఏర్పాటు చేస్తాం.
- లా ఆఫీసర్ల నియామకాల్లో రిజర్వేషన్ విధానాన్ని పాటిస్తాం.
- న్యాయవాదులకు గ్రూప్ ఇన్సూరెన్స్ పథకాలను ప్రవేశపెడతాం.
- బార్ అసోసియేషన్‌లో మహిళా న్యాయవాదులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాం.
- న్యాయవాదులకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేస్తాం.
- అన్ని వర్గాల న్యాయవాదులకు బ్యాంకులతో సంప్రదించి అన్ని విధాల లోన్స్ ఇచ్చే ఏర్పాటు చేస్తాం.
- కేసుల పెండింగ్ దృష్ట్యా అవసరమైన మేరకు కొత్త కోర్టుల ఏర్పాటు చేసి సత్వర పరిష్కారానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటాం.
- 'సహజ న్యాయాన్ని' అమలు పరుచుటకు స్థిరమైన విధివిధానాలు ఏర్పాటుచేయుట ద్వారా కేసుల సత్వర పరిష్కారానికి తోడ్పడతాం. న్యాయవ్యవస్థ స్వతంత్ర్య ప్రతిపత్తిని కాపాడుతాం.
- మహిళలనుద్దేశించి ఏర్పాటు చేయబడిన చట్టాలను చురుకుగా అమలు పరుస్తాం.
- రాజ్యాంగపరమైన 'కోర్' సూత్రాల ప్రాతిపదికగా చట్టాలను సవరించుట లేక సంబంధిత చట్టాల సెక్షన్లను సవరించటానికి ప్రయత్నిస్తాం.



- న్యాయ విజ్ఞానపరిషత్- నల్సార్ వంటి మరిన్ని ప్రతిష్టాత్మక బోధన సంస్థలను స్థాపిస్తాం.
- రెవెన్యూ చట్టాలను మరీ ముఖ్యంగా రిజిస్ట్రేషన్ చట్టాలను క్రిమినల్ చట్టాలతో అనుసంధాన పరిచి డబుల్ రిజిస్ట్రేషన్‌లను అడ్డుకొనుటకు తగు చర్యలు తీసుకుంటాం.
- శాసన, న్యాయ, పరిపాలన విభాగాలు పరస్పరం సహకరించుకుంటాం. న్యాయవ్యవస్థ స్వతంత్ర్య ప్రతిపత్తిని కాపాడుతాం.

# గృహ నిర్మాణం

1982 దాకా సొంత గూడు లేక గుడిసెల్లోనూ, రోడ్ల పక్క చెట్ల కింద నివసించే జనాభా ఎక్కువగా ఉండేది. ఈ దుస్థితిని చూసి చలించిపోయిన తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావుగారు అధికారం చేపట్టిన వెంటనే పక్కా గృహాల నిర్మాణ పథకాన్ని చేపట్టారు. (అంతకు ముందు కాంగ్రెస్ పాలనలో ఇంటి నిర్మాణానికి 4 తడికలు, 8 వెదురు బొంగులు మాత్రమే ఇచ్చేవారు).

తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం పేదలకు ఇళ్ళు నిర్మించే కార్యక్రమాన్ని పటిష్టంగా చేపడుతుంది. అయిదేళ్ళలో గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం.

అర్హులైన వారందరికీ ఉచితంగా ఇళ్ళ స్థలాలు యిచ్చి, యింటి స్థలాలు మెరక చేసుకొనేందుకు ఎన్ఆర్ఇజిఎస్‌ను అనుసంధానం చేస్తాం.

మూడు సెంట్ల స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ. లక్షా యాభై వేల ఖర్చుతో ఉచితంగా అర్హులందరికీ పక్కా గృహనిర్మాణ కార్యక్రమాన్ని చేపడతాం.

పేదలకు రూ. 1,50,000 లతో పక్కా గృహం మంజూరు చేస్తాం.

చేనేత కార్మికులకు రూ. 1,50,000 లతో పక్కా గృహం మరియు చేనేత మగ్గాలకు షెడ్డు నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తాం.

10 సంవత్సరాలు పైబడ్డ గృహాలకు మరమ్మత్తుల నిమిత్తం అవసరం మేరకు సహాయం చేస్తాం.

మధ్యతరగతి వర్గాల గృహనిర్మాణం కోసం ప్రత్యేక గృహనిర్మాణ పథకాన్ని ప్రవేశపెడతాం. పట్టణాలకు అనుబంధంగా విద్య, ఆరోగ్య, వైద్య వసతులు, వాకింగ్ ట్రాక్స్, పార్క్‌లు, వినోద ప్రదేశాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు, షాప్‌లు అందుబాటులో ఉండే విధంగా శాటిలైట్ నగరాలను నిర్మిస్తాం.

పట్టణాల్లో, నగరాల్లో పేదలకు, మధ్యతరగతి వారికి అనుకూలమైన స్థలాలలో కాలనీలు, తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ల నిర్మాణం చేపడుతాం.



## విద్య - వైద్యం

# పాఠశాల విద్య - ఉన్నత విద్య

విద్యా రంగాన్ని అతి కీలకమైనదిగా తెలుగుదేశం పార్టీ బలంగా నమ్ముతోంది. అసమానతలు తొలగిపోవడం, అవకాశాల కల్పన, నైపుణ్యాల మెరుగుదల, ఆర్థికాభివృద్ధి... తదితర అంశాలన్నీ విద్యపైనే ఆధారపడి ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో సమూల మార్పులు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యువతలో ప్రాథమిక నైపుణ్యాలను సానబెట్టాల్సిన అవశ్యకత ఉంది. ప్రజలందరికీ మెరుగైన విద్యకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది.

ప్రాథమిక విద్య దశలోనే దాదాపు ఐదున్నర లక్షల మంది చిన్నారులు మధ్యలోనే బడి మానేస్తున్నారు. హైస్కూల్ స్థాయిలో ఏడున్నర లక్షలు, ఇంటర్మీడియేట్ స్థాయిలో లక్షన్నర మంది యువత విద్యకు దూరమై, ఏదో ఒక పనిలో చేరుతున్నారు.

యువతను నైపుణ్యం కలిగిన మానవవనరులుగా మలుచుకోవాల్సిన అవసరం తెలంగాణాకు ఎంతైనా అవసరం. అందులో భాగంగా వొకేషనల్ శిక్షణ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. కమ్యూనికేషన్ స్కిల్స్ విశ్లేషణాత్మక సామర్థ్యం, సమస్యలను ఎదుర్కొనే శక్తి, టీంవర్క్ వంటి నైపుణ్యాలను నేర్పాలి.

పటిష్టమైన వ్యవస్థ, ఉద్యోగం సాధించేలా నైపుణ్యతల అవసరాన్ని తెలుగుదేశం పార్టీ గుర్తించింది. అందుకోసమే ఎన్టీఆర్ నాలెడ్జ్ సెంటర్స్ సాయంతో విద్యార్థుల్లో నైపుణ్యత పెంపొందించాలని భావిస్తోంది.

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కోర్ ఏరియాలుగా పరిగణింపబడుతున్న పలు రంగాల కోసం ప్రత్యేక సంస్థలను ఏర్పాటు చేయనున్నాం. మాన్యుఫ్యాక్చరింగ్, సర్వీసింగ్, బయోటెక్నాలజీ, మైనింగ్ అండ్ మినరల్స్/ టెక్స్‌టైల్స్/టూరిజం, పాడి పరిశ్రమ, పౌల్ట్రి, ఐటీ, ఫుడ్ అండ్ ఆగ్రో, ఫార్మా రంగాల్లో అవకాశాలు దొరికేవిధంగా, ప్రత్యేకించి డ్రాపవుట్స్ కోసం అన్ని జిల్లాల్లో ప్రత్యేకంగా వొకేషనల్ శిక్షణా సంస్థలను ఏర్పాటు చేస్తాం.

- "ప్రాథమిక హక్కుగా విద్య"ను నిర్బంధంగా అమలు చేస్తాం. ప్రతి బాలుడు/బాలిక తప్పనిసరిగా పదో తరగతి వరకు చదివేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేయడం తెలుగుదేశం పార్టీ విధానం. నివాస ప్రాంతాల్లో ప్రతి కిలోమీటర్‌కు ఒక ప్రాథమిక పాఠశాల, ప్రతి 3 కిలోమీటర్లకు ఒక అప్పర్ ప్రైమరీ స్కూల్, ప్రతి 5



కిలోమీటర్లకు ఒక హైస్కూల్‌ను ఏర్పాటు చేయాలన్నదే తెలుగుదేశం పార్టీ విధానం.

✦ ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా విద్యా సంవత్సరం ఆరంభానికి 3 నెలల ముందే డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయుల నియామకాలు చేస్తాం.

✦ అన్ని విద్యాలయాల్లో తరగతి గదులను పెంచి, ప్రహరీగోడలు, మరుగుదొడ్లు మరియు మంచినీటి సౌకర్యాలు రెండేళ్ళలో ఏర్పాటు చేస్తాం.

✦ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఈబీసీ విద్యార్థులకు సకాలంలో స్కాలర్‌షిప్‌లు, ఉపకార వేతనాలు అందేట్లు చేస్తాం.

✦ మధ్యాహ్న భోజన పథకాన్ని 10వ తరగతి వరకు పటిష్టంగా అమలు చేస్తూ ప్రతి రోజు ఒక కోడిగుడ్డు ఇచ్చే ఏర్పాటు చేస్తాం.

✦ విద్యా కమిటీలను పునరుద్ధరించి వాటికి ఎన్నికలు నిర్వహిస్తాం.

## నైపుణ్యత అభివృద్ధి - ఒకేషనల్ విద్య

✦ వొకేషనల్ విద్యకు ప్రాధాన్యత ఇచ్చి హైస్కూల్ నుండి బయటకు వెళ్ళే ప్రతి విద్యార్థి ఏదో ఒక వృత్తి నైపుణ్యాన్ని సాధించే విధంగా ఏర్పాటు చేస్తాం.

✦ పారిశ్రామిక, స్వయం ఉపాధి అవసరాలు లక్ష్యంగా పాఠ్య ప్రణాళికలు రూపొందిస్తాం. అన్ని పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ మరియు లాంగ్వేజ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తాం.

✦ నిరక్షరాస్యులైన 60 సంవత్సరాల లోపు పెద్దలను గుర్తించి వారిని అక్షరాస్యులుగా చేస్తాం.

## పాఠశాల విద్య

✦ తాగునీరు, లైట్లు, ఫ్యాన్‌లు, బాలురకు, బాలికలకు ప్రత్యేక టాయిలెట్‌ల సౌకర్యం కల్పిస్తాం.

✦ విద్యార్థులకు రోగనిరోధక టీకాలు, ఐరన్ మరియు విటమిన్ ట్యాబ్లెట్లు సరఫరా చేస్తాం.

✦ బోధనా మాధ్యమంతో సంబంధం లేకుండా 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు తప్పనిసరిగా అన్ని పాఠశాలల్లో తెలుగు/ ఉర్దూ భాషలను సబ్జెక్టులుగా అమలు చేస్తాం.

✦ ప్రాథమిక స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో బోధన మాతృభాషలోనే జరగాలని తెలుగుదేశం విధానం అయితే, ఇంగ్లీషును ఒక సబ్జెక్టు కింద తప్పనిసరిగా నేర్పుతాం.

✦ ప్రభుత్వ/ ఎయిడెడ్ / అప్పర్ ప్రైమరీ / హైస్కూల్ స్థాయిలో ఇంగ్లీషు మీడియంలో చదువుకునే అవకాశాన్ని కల్పిస్తాం.

## ఉన్నత విద్య

✦ యూనివర్సిటీ స్థాయి చదువుల్లో నైపుణ్యాల అభివృద్ధికి కృషి చేస్తాం.

✦ ఐఐటీలలో సీట్లు సాధించిన రాష్ట్ర విద్యార్థులకు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా ప్రతిభ స్కాలర్‌షిప్‌లు ఇచ్చి ప్రోత్సహిస్తాం.

✦ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తాం.

✦ పరిశ్రమల యాజమాన్యాలను, కళాశాలలు, యూనివర్సిటీల బోధన ప్రక్రియలో భాగస్వాములను చేస్తాం.

✦ విదేశీ యూనివర్సిటీలతో అనుసంధానించి ప్రపంచ స్థాయి నాణ్యతా ప్రమాణాలను రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో కల్పిస్తాం.

✦ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విద్యాసంస్థల స్థాపనను వేగవంతం చేస్తాం.

✦ పరిశోధనలు ప్రోత్సహించేందుకు "హైస్పీడ్ రీసెర్చి అండ్ ఎడ్యుకేషనల్ నెట్‌వర్క్"ను ఏర్పాటు చేస్తాం.

# వైద్య ఆరోగ్య విధానం

ఆరోగ్యం అనేది అభివృద్ధికి మూలస్తంభం. ఆరోగ్యంతోనే వ్యక్తులు, కుటుంబాలు, సమాజం సంతోషంగా ఉంటాయి. ఆరోగ్యం అనేది ప్రాథమిక హక్కుగా తెలుగుదేశం నమ్ముతుంది. ఆరోగ్యసౌకర్యాలు అందరికీ అందేలా చూడటం ప్రభుత్వ బాధ్యతగా గుర్తించింది. ఆరోగ్యాన్ని ప్రజల హక్కుగా గుర్తించిన తెలుగుదేశం పార్టీ స్వచ్ఛమైన నీరు, పారిశుధ్యం, నాణ్యమైన ఆహారం, మెరుగైన జీవన ప్రమాణాలతోనే ఇది సాధ్యమవుతుందని నమ్ముతోంది.

- ✦ అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు కల్పించాలని తెలుగుదేశం భావిస్తుంది. జాతీయ ఆరోగ్య వ్యవస్థలో భాగంగా ఏకీకృత ఆరోగ్య విధానం అమలుకు తెలుగుదేశం నిర్ణయించింది. ఈ విధానంలో ప్రాథమిక, మాధ్యమిక ఆరోగ్య సేవలను ప్రభుత్వమే అమలుచేస్తుంది.
- ✦ వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది పోస్టులను భర్తీ చేస్తాం.
- ✦ ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వ ఖర్చు రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 3.6శాతానికి పెంచడం జరుగుతుంది. పటిష్టమైన ఆరోగ్య వ్యవస్థను అమలు చేయడంలో భాగంగా రాష్ట్రస్థాయి ఆరోగ్య అమలు మరియు అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాలని తెలుగుదేశం భావిస్తోంది. దీని సహాయంతో ఆరోగ్య సంక్షేమ పథకాల అమలు, వైద్య విధానాలు అన్నీ సమీక్షించి, మెరుగుపరుస్తాం.
- ✦ నూతనంగా "ఎన్‌టిఆర్ హెల్త్ కార్డ్"ప్రారంభిస్తాం. ఈ కార్డు ద్వారా ఆరోగ్యశ్రీ జాబితాలో ఉన్న వ్యాధులకు అదనంగా మరికొన్ని ముఖ్యమైన వ్యాధులను చేర్చి సంవత్సరానికి రూ. 2.5 లక్షల వరకు కార్పొరేట్, ప్రైవేటు, ప్రభుత్వ వైద్యశాలల్లో ముందుగా డబ్బు చెల్లించకుండా ఉచితంగా పరీక్షలు, చికిత్సలు, ఆపరేషన్లు చేయించుకునే సౌకర్యం ఉంటుంది.



- ✦ ఆర్‌యంపీ, పీయంపీలకు, కమ్యూనిటీ పారామెడిక్స్ లకు శిక్షణ ఇచ్చి, పరీక్ష నిర్వహించి, పాసైన వారికి పారామెడికల్ బోర్డు ద్వారా సర్టిఫికెట్ మంజూరు చేసి, ప్రథమ చికిత్స చేసుకునే సదుపాయం కల్పిస్తాం.
- ✦ అర్హత కలిగిన కమ్యూనిటీ పారామెడిక్స్‌కు ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్, 104, 108, ఆరోగ్యబీమా పథకాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం.
- ✦ 104, 108 సేవలను బలోపేతం చేసి జాతీయ రహదారుల ప్రక్కన అన్ని వసతులతో చికిత్స కొరకు ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం.
- ✦ అల్లోపతితోపాటుగా ఆయుష్ (ఆయుర్వేద, యోగా, నేచురోపతి, యునాని, సిద్ధ, హోమియోపతి) మొదలగు వైద్య విధానాలను ప్రోత్సహిస్తాం.
- ✦ అన్ని జిల్లా కేంద్రాలలో ప్రభుత్వ రంగంలో ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్(నిమ్స్ స్థాయి)నిర్మిస్తాం.
- ✦ భువనగిరిలోని నిమ్స్ ఆసుపత్రికి అన్ని హంగులూ సమకూర్చి అభివృద్ధి చేస్తాం.
- ✦ ఏరియా ఆసుపత్రులన్నింటిలో మాతా–శిశు సంరక్షణకు వసతులను మెరుగుపరుస్తాం.
- ✦ గ్రామీణ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించి, రోగ నిర్ధారణకు అవసరమైన పరికరాలను, లేబరేటరీ సదుపాయాలను ఏర్పాటు చేస్తాం.
- ✦ గిరిజన ప్రాంతాలు తరచూ మలేరియా, డెంగీ వ్యాధులకు గురికాకుండా సమగ్ర వ్యాధి నివారక చర్యలు చేపడతాం.
- ✦ ఐటీడీఏ ప్రాంతంలో ప్రత్యేక జిల్లా వైద్యాధికారిని, తగిన సిబ్బందిని, మందులను ఏర్పాటుచేసి అటవీప్రాంత గిరిజనుల వైద్య ఆరోగ్యం కొరకు ప్రత్యేక చర్యలు చేపడతాం.
- ✦ ప్రభుత్వ ఆధ్వర్యంలో చౌకగా మందులు దొరికేందుకు ప్రతి మండల కేంద్రంలోను, ప్రతి వార్డులోను తక్కువ ధరలకు లభించే "జనరిక్ మందుల షాపు"లను ఏర్పాటు చేస్తాం.

# పారిశ్రామిక రంగం

తెలంగాణా పారిశ్రామిక రంగంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు ఒక వినూత్నమైన పారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెడతాం. పరిశ్రమల స్థాపనకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించి, పరిశ్రమలకు కావలసిన అనుమతుల విధానాలను సరళీకరించి సులభతరం చేస్తాం. దళితులకు, మహిళలకు, వెనుకబడిన వర్గాలకు, ప్రత్యేక రాయితీలు కల్పించి పరిశ్రమల రంగంలో వారి భాగస్వామ్యాన్ని పెంచుతాం.

పారిశ్రామికంగా ఇప్పటి వరకు అభివృద్ధి హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లోనే జరిగింది. తెలంగాణ జిల్లాలో ఉన్న వనరులు గుర్తించి ఆయా ప్రాంతాలను అభివృద్ధి పరిచే విధంగా జిల్లాను యూనిట్‌గా తీసుకుని పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తాం.

కరీంనగర్, వరంగల్, మెదక్, ఖమ్మం, నిజామాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్‌లను వృద్ధి కేంద్రాలుగా పరిగణించి ఆయా ప్రాంతాల్లో ఉన్న సహజ వనరులను, మౌలిక సదుపాయాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చేస్తాం.

ఖమ్మంలో ఉక్కు పరిశ్రమ, హైదరాబాద్‌లో సెమీ కండక్టర్ల పరిశ్రమను అభివృద్ధి చేస్తూ, ఇటివలే ప్రకటించిన ఐటీఐఆర్ ప్రాజెక్టును వేగవంతంగా అమలు చేస్తాం.



చిన్నతరహా మరియు కుటీర పరిశ్రమలను ప్రోత్సహిస్తాం.

కులవృత్తుల, చేతివృత్తుల పనివారిని ప్రోత్సహిం చేందుకు ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తాం.

వ్యవసాయ రంగంలో కీలకంగా ఉన్న కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ జిల్లాలలో పత్తి ఆధారిత పరిశ్రమలు, మొక్కజొన్న, వరి, సోయా మొదలైన పంటలను ప్రాసెసింగ్ చేసేందుకు కావలసిన వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను స్థాపిస్తాం.

కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి, వరంగల్, నల్గొండ జిల్లాలలో గ్రానైట్ పరిశ్రమలను అభివృద్ధి పరిచి గ్రానైట్ హబ్‌ను అభివృద్ధి చేస్తాం.

వరంగల్‌ను విద్యా కేంద్రంగా అభివృద్ధి పరుస్తూ ఐటీ పరిశ్రమను వరంగల్‌లో ప్రోత్సహిస్తాం.

మహబూబ్‌నగర్ జిల్లాలో వలసలను నివారించేందుకు పరిశ్రమలను స్థాపిస్థాం.

ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేకంగా ఆర్థిక ప్యాకేజీ ప్రకటించి విద్యా, వైద్య రంగాలను మెరుగు పరుస్తాం. పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం.

ప్రతి జిల్లాలో అవసరం మేరకు వృత్తి నైపుణ్య కేంద్రాలను స్థాపించి సాంకేతిక కళాశాలలో కూడా విద్యార్థులలో వృత్తి నైపుణ్యాల అభివృద్ధి కోసం ప్రత్యేక కోర్సులను ప్రవేశపెడతాం.

కాజీపేటలో రైల్వే వ్యాగన్ వర్క్ షాపును త్వరితగతిన పూర్తి చేయిస్తాం.

# మౌలిక వసతుల అభివృద్ధి

### ఎ) రోడ్డు రవాణా వ్యవస్థ

రాష్ట్రంలో ఉన్న అన్ని జాతీయ రహదారులను 6 వరుసల రహదారులుగా కేంద్ర ప్రభుత్వ సహాయంతో అభివృద్ధి చేస్తాం.

అన్ని స్టేట్ హైవేస్‌ను (రాష్ట్ర రహదారులు) జాతీయ రహదారులుగా (నేషనల్ హైవేస్‌గా) గుర్తింపు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తాం.

అన్ని ప్రధాన నగరాల చుట్టూ రింగ్‌రోడ్లను నిర్మిస్తాం.

ఒక జిల్లా కేంద్రం నుండి ఇంకో జిల్లా కేంద్రాన్ని కలిపే రోడ్లను నాలుగు వరుసల రహదారులుగా ఏర్పాటుచేస్తాం.

ఒక మండల కేంద్రం నుండి ఇంకో మండల కేంద్రానికి వెళ్ళే మార్గాలను పక్కా రహదారులుగా మారుస్తాం.

అన్ని గ్రామపంచాయతీ కేంద్రాలుగా ఉన్న గ్రామాలకు తారురోడ్డు సౌకర్యం కల్పిస్తాం. అన్ని గ్రామాలలో, కాలనీలలో సిమెంటు రోడ్లు ఏర్పాటుచేస్తాం.

రహదారులలో ప్రమాదాలు నివారించేందుకు హైవే పోలీసు వ్యవస్థను పటిష్ట పరిచి అత్యవసర సేవలు అందించేందుకు 108 సర్వీసుతో అనుసంధానం చేస్తాం. ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తాం.

రద్దీ రహదారుల వెంట మద్యం దుకాణాలను తొలగిస్తాం. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి జాతీయ రహదారులు, రాష్ట్ర రహదార్లలో ప్రమాదాల నివారణ చేస్తాం.

### రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ)

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తాం. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షణ కల్పిస్తాం.

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిలదొక్కుకోవడానికి పన్ను రాయితీలు, ప్రోత్సాహకాలు కల్పించి బలోపేతం చేస్తాం. ప్రభుత్వ రాయితీల మేరకు బడ్జెట్ ద్వారా నిధులు సమకూరుస్తాం.

మహిళా కండక్టర్లకు అనువైన డ్యూటీ చార్ట్‌లు, డిపోలలో మెరుగైన వసతులు కల్పిస్తాం.

### బి) రైల్వేల అభివృద్ధి

కేంద్ర రైల్వే శాఖతో సమన్వయం చేసుకుని హైదరాబాద్‌లో రూ.162 కోట్లతో 43 కిలోమీటర్ల మేర 27 స్టేషన్‌లతో ఎంఎంటీఎస్ మొదటి దశ పూర్తి చేసిన ఘనత మా ప్రభుత్వానిది.

ఎంఎంటీఎస్ రెండో దశ పనులు వెంటనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం.



రాష్ట్రంలో మంజూరైన రైల్వేలైన్లు పూర్తి చేయించేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తుంది.

పెండింగ్‌లో ఉన్న పెద్దపల్లి-కరీంనగర్, మూనిరాబాద్-మహబూబ్‌నగర్, మనోహరబాద్- కొత్తపల్లి, కొండపల్లి-కొత్తగూడెం, మణుగురు- రామగుండం, భద్రాచలం-సత్తుపల్లి లైన్లు త్వరలో వేసేలా చర్యలు తీసుకుంటాం.

ఆదిలాబాద్ నుండి హైదరాబాద్‌కు ప్రత్యేక రైల్వే లైను ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరతాం.

ఖాజీపేటలో కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటుకు ప్రయత్నిస్తాం.

ఖాజీపేటలో రైల్వే వ్యాగన్ రిపేర్ వర్క్‌షాప్ పనులు ప్రారంభింపజేస్తాం.

మంజూరైన రాయచూర్-మాచర్ల రైలు మార్గంలో మిగిలిన గద్వాల, మాచర్ల పనులను ప్రారంభింపచేస్తాం.

హైదరాబాద్ నుండి మహబూబ్‌నగర్, నల్గొండ, మెదక్, నిజామాబాద్, వరంగల్‌లకు స్పీడ్ ట్రైన్లను ఏర్పాటు చేస్తాం.

హైదరాబాద్ మెట్రోరైలు పరిధిని పెంచి త్వరితంగా పూర్తి చేస్తాం.

### సి) విమానాశ్రయాల అభివృద్ధి

రామగుండం, వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మంలలో మినీ ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి కృషి చేస్తాం.

## భూకేటాయింపు విధానం

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పరిశ్రమలకు, సెజ్‌లకు చేసిన అక్రమ కేటాయింపులను పరిశీలించి, ప్రభుత్వానికి రావాల్సిన న్యాయబద్ధమైన రుసుములను వసూలు చేస్తాం.

అవసరానికి మించి భూములు పొందిన సంస్థల నుండి నిరుపయోగంగా ఉన్న భూములను తిరిగి స్వాధీనం చేసుకొని ఉద్యోగ కల్పన కోసం ఉపయోగపడే సంస్థలకు కేటాయిస్తాం.

పేదలకు చెందిన భూముల స్వాధీనంపై గత ప్రభుత్వం ఇచ్చిన జీవోలను నిలిపివేసి పేదలకు ఇచ్చిన భూములు ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేసే విధానాన్ని రద్దు చేస్తాం.



# శాంతి భద్రతలు

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అసాంఘిక శక్తులను, భూ ఆక్రమణదారులను, రౌడీలను, ఘరానా నేరస్థులను ఉక్కుపాదంతో అణిచివేసింది. గ్రామస్థాయి రాజకీయ కక్షలకు తావివ్వకుండా, ఫ్యాక్షనిజాన్ని అణిచివేసేందుకు, అక్రమ ఆయుధాలను, బాంబులను, పెద్ద సంఖ్యలో స్వాధీనపర్చుకొని, ముఠా తగాదాలను నియంత్రించింది. మెరుగైన శాంతిభద్రతలతో తెలుగుదేశం ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశంలోని ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలకు 'రోల్ మోడల్'గా నిలిపింది. రాష్ట్రంలో శాంతియుత సమాజస్థాపనకై పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా మత సామరస్యం పరిరక్షించబడింది. అసాంఘిక శక్తుల స్వైరవిహారానికి అడ్డుకట్ట వేయడం జరిగింది. నిక్కచ్చిగా వున్న అధికారులను ప్రోత్సహించి, శాంతిభద్రతల వ్యవహారంలో పోలీసు యంత్రాంగానికి పరిపాలనా స్వేచ్ఛ అందించిన ఘనత తెలుగుదేశానిది.

మహిళలపై జరిగే దాడులు, అత్యాచారాల కేసుల సత్వర విచారణ కొరకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు పెట్టి దోషులకు సత్వరంగా శిక్ష పడేందుకు చర్యలు తీసుకుంటాం.

పోలీస్ యంత్రాంగానికి వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించడంతోపాటు సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు, వాహనాలు సమకూర్చి పోలీసు వ్యవస్థను పటిష్ఠం చేస్తాం.

పోలీసు స్టేషన్‌లను ఆధునీకరించి మౌలిక సదుపాయాలను పెంపొందిస్తాం.

శాంతిభద్రతల పరిరక్షణకోసం అన్ని చట్టాలను పకడ్బందీగా అమలుచేస్తాం. నిఘా వ్యవస్థలను పటిష్ఠం చేస్తాం.

ఎస్సీ, ఎస్టీ హక్కులను కాపాడుతాం. వారిపై ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరిస్తాం. గృహహింస చట్టాన్ని పటిష్టంగా అమలుచేస్తాం.

ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, అసాంఘిక కార్యకలాపాలను కూకటివేళ్ళతో పెకిలిస్తాం.

పౌరులపై అనవసర పోలీసు వేధింపులు లేకుండా చూస్తాం.



# అవినీతి నిర్మూలన - సుపరిపాలన - ఆర్థిక, పరిపాలనా సంస్కరణలు

**కాం(గ్రెస్ పాలనలో అవినీతి కుంభకోణాలు, ఆ(శిత పక్షపాతానికి అంతేలేకుండా పోయింది. (పజాధనం దోపిడీయే లక్ష్యంగా పరిపాలన సాగించారు. (పతిదాంట్లో 'నీకెంత... నాకెంత' (క్విడ్ (ప్రోకో) విధానం ద్వారా లక్షల కోట్లు కొల్లగొట్టారు. మైన్/వైన్, ల్యాండ్/శాండ్ మాఫియాలు పే(ట్రేగిపోయాయి. 2జీ, కోల్‌గేట్, కామన్వెల్త్ గేమ్స్, ఆదర్శ్, ఆ(ట్రిక్స్ దేవాస్, అగస్టా హెలికాప్టర్ల కుంభకోణం... చివరికి రక్షణశాఖను కూడా అవినీతిలో ముంచారు. రాష్ట్రస్థాయిలో, దేశ స్థాయిలో అదే దోపిడీ విధానం కొనసాగింది. న్యాయస్థానాల జోక్యంతో అవినీతి, అ(కమాలు బయటకు వచ్చి అనేకమంది కేం(దమం(తులు, రాష్ట్ర మం(తులు, అధికారులు జైళ్ళపాలయ్యారు.**

గత పదేళ్ళుగా తెలుగు (పజల జీవితం కాం(గ్రెస్ పాలనలో అతలాకుతలమైంది. పురోభివృద్ధి అనేదే లేకుండా పోయింది. పాలన దారితప్పి అంతా తిరోగమనమే... అవినీతి కుంభకోణాలు, ఆ(శిత పక్షపాతాలు, స్వలాభాల కోసం (పజాజీవితాలను దుర్భరం చేశారు, వ్యవస్థలను పతనం చేశారు. కేం(దంలో, రాష్ట్రంలో గత పదేళ్ళలో జరిగిన అవినీతి కుంభకోణాలతో (పపంచం యావత్తూ నివ్వెరపోయింది. దాదాపు రూ. 75 లక్షల కోట్లు విదేశాల్లో, విదేశీ బ్యాంకుల్లో నల్లధనం రూపంలో పేరుకుపోయింది. అవినీతితోపాటు, అధిక ధరలు, (పభుత్వ నిర్లక్ష్యం (పజా జీవితాలను అతలాకుతలం చేశాయి. గత అయిదేళ్ళలో దాదాపు రూ. 15 లక్షల కోట్లు అవినీతి రూపంలో విదేశాలకు తరలించబడింది. ఆర్థిక నేరాలు, హవాలా లావాదేవీలు, మనీలాండరింగ్ పెరిగిపోయాయి. ఆర్థిక నేరం హత్య కన్నా (పమాదకరమని, కొంతమంది స్వల్పకాలంలో వేలకోట్లు ఎలా సంపాదించారని సు(ప్రీంకోర్టు న్యాయమూర్తులే విస్తుపోయారు. ఈ కుంభకోణాలకు, నేరమయ రాజకీయాలకు ఇకనైనా ముగింపు పలకాలి.

## సుపరిపాలనతోనే మళ్ళీ సుభిక్షం

దేశంలో, రాష్ట్రంలో సమర్థ, పారదర్శక పాలన వస్తేనే అవినీతిరహిత సమాజం ఏర్పడుతుంది. రాజకీయ అవినీతి పార(దోలిన నాడే నిజమైన స్వాతం(త్య ఫలాలు పేదలకు అందుబాటులోకి వస్తాయి. నల్లధనాన్ని నియం(తించి, ఆ సొమ్మును (పజావసరాలకు వినియోగించినప్పుడే సుపరిపాలన సాధ్యమవుతుంది. అర్థ(కాంతి ద్వారానే నల్లధనం (పభావం తగ్గుతుంది. సీబీఐకి స్వతం(త (పతిపత్తి, బలమైన లోక్‌పాల్ వ్యవస్థ ఏర్పాటు కోసం తెలుగుదేశంపార్టీ కృషి చేస్తుంది.

## పరిపాలనా సంస్కరణలు

భూపరిపాలనా వ్యవస్థలోని లోపాలను సవరించి రైతులకు భూమికి సంబంధించిన వివరాలను సకాలంలో రికార్డు చేసే వ్యవస్థను, పట్టాదారు పాస్ పుస్తకాలను దరఖాస్తు చేసిన 15 రోజుల్లో రైతులందరికీ ఇచ్చే విధంగా రెవెన్యూ యం(త్రాంగాన్ని పటిష్టపరుస్తాం.

వివిధ శాఖలకు చెందిన డివిజన్‌స్థాయి అధికార యం(త్రాంగానికి ఒకే పరిధి ఉండే విధంగా సవరణలు చేసి అన్ని శాఖలకు చెందిన అధికారులు ఒకే డివిజన్ కేం(దంలో ఉండే విధంగా సంస్కరణలు తీసుకువస్తాం. పరిపాలనలో కంప్యూటర్లు, సాంకేతిక పరిజ్ఞానం ఇంకా విస్తృతంగా వినియోగించి (పభుత్వ యం(త్రాంగం పనితీరును మెరుగుపరచి (పజలకు సకాలంలో (పభుత్వ సేవలు అందే విధంగా చర్యలు చేపడతాం.

పేదరిక నిర్మూలనా కార్య(కమాల్లో (పజల భాగస్వామ్యం పెంచి (గామ సభలను పటిష్టపరచి పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా అభివృద్ధి కార్య(కమాలు సమర్థవంతంగా నిర్వహిస్తాం. (గామాలలో పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆషా కార్యకర్తలు మొదలైన (పభుత్వ అనుబంధ యం(త్రాంగం కొరకు (గామ సచివాలయాన్ని పటిష్టపరుస్తాం. పంచాయతీ స్థాయిలోనే జనన, మరణ, కుల, ఆదాయ, స్థానిక నివాస సర్టిఫికెట్లు వెంటనే దరఖాస్తుదారులకు ఉచితంగా అందేలా పంచాయతీ, మండల వ్యవస్థలను అనుసంధానం చేస్తాం. పటిష్టపరుస్తాం. (గామ పంచాయతీల నిర్ణయాధికారాన్ని విస్తృతపరచి అధికార వికేం(దీకరణ చేపడతాం. స్వతం(తంగా స్థానిక సమస్యలను పరిష్కరించుకునే విధంగా ఆర్థికపరమైన వెసులుబాటు కల్పిస్తాం.



తెలుగుదేశం పార్టీ

# ధరల నియంత్రణ - ప్రజాపంపిణీ వ్యవస్థ - పన్నుల విధానం

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు విశేష ప్రాధాన్యం ఇచ్చాం. ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటుచేశాం. రైతుల వద్ద ఉత్పత్తులను కొనుగోలు చేసి నిల్వ ఉంచి రేటు పెరిగినప్పుడు మార్కెట్‌లో విడుదల చేసి ధరలను అదుపు చేశాం. 100 కు పైగా రైతుబజార్లను ఏర్పాటుచేసి చౌకధరలకు నిత్యావసరాలను వినియోగదారులకు అందుబాటులో ఉంచాం. అటు రైతుకు, ఇటు వినియోగదారుడికి లాభం చేకూరేలా అనేక చర్యలు చేపట్టాం. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గత పదేళ్ళలో నిత్యావసరాల ధరలు 500% నుంచి 1000% వరకు పెరిగిపోయాయి. పెట్రోల్ ధరను 35 సార్లు, డీజిల్ ధరను 27 సార్లు పెంచారు. గ్యాస్ ధర రూ.100 తగ్గిస్తామని హామీ ఇచ్చి రూ.1200 చేశారు. ధరల స్థిరీకరణ నిధికి బడ్జెట్‌లో కేటాయింపులు శూన్యం. అటు రైతు, ఇటు వినియోగదారుడి పొట్టకొట్టి దళారులను మేపారు. రైతుబజార్లను రోత బజార్లుగా మార్చారు. 2014 దాకా కరెంటు ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చి రూ.30 వేల కోట్లు పిండుకున్నారు. ఆర్టీసీ ఛార్జీలు పెంచి రూ.4 వేల కోట్లు భారం మోపారు. వ్యాట్ పెంచి రూ.3 వేల కోట్లు భారం వేశారు.

రూ.1000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి ధరల నియంత్రణ చేస్తాం.

రైతులకు, వినియోగదారులకు లాభం చేకూర్చే విధంగా రైతు బజార్లను చక్కదిద్ది ఇంకా కొత్త రైతు బజార్లు ఏర్పాటు చేస్తాం.

రైతు బజార్లను పటిష్ట పరచి చౌకధరలకు కూరగాయలు అందరికీ అందుబాటులో ఉంచుతాం.

ఒక కుటుంబానికి ఏటా 12 గ్యాస్ సిలిండర్‌లను ఆధార్‌తో సంబంధం లేకుండా సరఫరా చేస్తాం.

దెబ్బతిన్న ప్రజా పంపిణీ వ్యవస్థను చక్కదిద్దుతాం.

అర్హులైన పేదలందరికి కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తాం.

తెల్లరేషన్ కార్డుదారులకు చౌకధరలకే పంపిణీ చేస్తున్న బియ్యం, నిత్యావసర వస్తువుల సరఫరా పథకాలను ఇంకా మెరుగుగా అమలు చేస్తాం.

ప్రజా పంపిణీలో అవినీతిని అరికడతాం. బ్లాక్ మార్కెట్‌కు నిత్యావసర వస్తువుల తరలింపును నిరోధిస్తాం.

## పన్నుల విధానం

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర పరిధిలోని పన్నుల విధానాన్ని సమగ్రంగా పరిశీలిస్తుంది.

పన్నుల విధానం చెల్లింపుదారులకు స్నేహపూర్వక వాతావరణంలో ఉంటుంది.




అటవీ సంపద దోపిడీని, రెడ్ శాండల్ అక్రమ రవాణాను అరికట్టి ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం పెంచుతాం.

ఐటీ పరిజ్ఞానాన్ని పన్నుల విధానానికి అనుసంధానం చేసి వసూళ్ళలో అవకతవకలు, పన్నుల ఎగవేత లేకుండా చూస్తాం.

గ్లోబల్ బెస్ట్ ప్రాక్టీసెస్‌ల వివరాలను సేకరించి పన్నుల పర్యవేక్షణ వ్యవస్థలను సంస్కరిస్తాం.

ఫిక్కీ, అసోచామ్, ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లను సంప్రదించి పన్నుల వసూళ్ళ వ్యవస్థలో సంస్కరణలను ప్రవేశపెడతాం.

కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన పన్నుల కేటాయింపును కనీసం 50% సాధించేందుకు కృషి చేస్తాం.

# స్థానిక సంస్థలు

## పురపాలక సంస్థలు

**తెలుగుదేశంపార్టీ ప్రజల భాగస్వామ్యంతో, జన్మభూమి స్ఫూర్తితో అనేక అభివృద్ధి పనులు చేపట్టింది. పట్టణాల అభివృద్ధి కోసం రోడ్ల విస్తరణ, వీధి దీపాల ఏర్పాటు, రక్షిత మంచినీటి సరఫరా, వైద్యశాలలు, మెరుగైన రవాణా వ్యవస్థ, శాంతిభద్రతల పరిరక్షణ, మతసామరస్యం, నాణ్యమైన విద్య-పచ్చదనం, పరిశుభ్రత, పటిష్టమైన ధరల నియంత్రణ యంత్రాంగం, రైతుబజార్లు, ఈ-సేవ మొదలైన వినూత్నమైన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించాం.**

తెలుగుదేశం అధికారంలో ఉండగా హైదరాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్‌లతో పాటు ఇతర ముఖ్యమైన పట్టణాలన్నింటిలో రోడ్లు, డ్రైనేజి అభివృద్ధిపరచడంతో పాటు, మెరుగైన పౌర సౌకర్యాలు కల్పించాం. మా పాలనలో రాష్ట్రంలోని అన్ని పట్టణాలకు, నగరాలకు ఎన్నో అవార్డులు సాధించి ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చాం. స్థానిక సంస్థల్లో మహిళలకు, బీసీలకు రిజర్వేషన్లు కల్పించి, పురపాలనలో వారికి భాగస్వామ్యం కల్పించాం. నిధులను, హక్కులను స్థానిక సంస్థలకు బదలాయించి, మేయర్లు/ఛైర్మన్లకు అధికారాలను పెంచాం.

పచ్చదనం-పరిశుభ్రత లోపించడం, త్రాగునీటి కాలుష్యం వల్ల పట్టణ ప్రజలు తరచుగా స్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యా, డెంగీ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో పట్టణాల్లో జీవన ప్రమాణాలు దిగజారాయి. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా మున్సిపాలిటీలకు విడుదల చేయకుండా మునిసిపాలిటీలను దివాలా తీయించారు.

రాష్ట్రంలో పట్టణీకరణ అతి వేగంగా జరుగుతున్నది. 33% ప్రజలు పట్టణాల్లో నివశిస్తున్నారు. రోడ్లు, మంచినీటి సౌకర్యం, విద్యుద్దీపాలు, డ్రెయినేజీ లాంటి సౌకర్యాలు పెరుగుతున్న అవసరాలకు సరిపడా లేవు. డివైడర్లు లేని ఇరుకైన రోడ్లు, పొంగిపొర్లే డ్రెయిన్‌లు, వాహనాల రద్దీ, కాలుష్యంతో పట్టణ ప్రాంతాలు మురికికూపాలుగా మారాయి. కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడున్నర సంవత్సరాలుగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల కేంద్రం నుండి రావాల్సిన రూ.2500 కోట్లు కోల్పోయాం.

పెరుగుతున్న పట్టణ అవసరాలు తీర్చడానికి, పట్టణాల సమగ్రాభివృద్ధికి, పౌరుల భద్రతకు, పేదల సంక్షేమానికి ఉపయోగపడే విధంగా, పురపాలన మరింత పారదర్శకంగా, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు/సేవలు కల్పిస్తాం.

- ప్రతి ఇంటికి 1000 రూపాయలకే నీటి కుళాయి (నల్లా-ట్యాప్) సౌకర్యం, తెల్లకార్డు కలవారికి రూ.100లకే మంజూరు.
- నీటి కొరతను నివారించడానికి సమ్మర్ స్టోరేజి ట్యాంకులు, అదనపు సంపులు, ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం, మంచినీటి పైపుల ఆధునీకరణ. ప్రతి వీధిలో/గల్లీలో ఉచిత నల్లా /కొళాయి.
- పచ్చగా ఉండే పట్టణాలు – మురికివాడలు లేని పట్టణాలు/ నగరాలు మా లక్ష్యం. దోమల నివారణకు పటిష్టమైన చర్యలు.
- పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ, భూగర్భ డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేయడం.
- వ్యర్థ పదార్థాల ద్వారా ఎరువులు, విద్యుత్ తయారీకి ప్రాధాన్యత.
- పార్కుల అభివృద్ధి, ఎంటర్‌టైన్‌మెంట్ పార్కుల ఏర్పాటు – థీమ్ పార్కుల ఏర్పాటు.
- చెరువులను పరిరక్షించి, చెరువు కట్టలను అభివృద్ధిచేసి, పర్యాటక ప్రాంతాలుగా మారుస్తాం.
- పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ఇన్నర్ రింగ్‌రోడ్లు, ఔటర్ రింగ్‌రోడ్ల ఏర్పాటు – బైపాస్‌లు, ఫ్లైవోవర్‌లు నిర్మిస్తాం.
- పట్టణాల్లో ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో రోడ్ల నిర్మాణం. సోలార్ వీధి దీపాల ఏర్పాటు. తద్వారా మున్సిపాలిటీలపై ఆర్థికభారం తగ్గించుట.
- నగరాలలో మెట్రో రైలు వ్యవస్థ ఏర్పాటు.
- పెద్ద పట్టణాలలో బస్ రాపిడ్ ట్రాన్స్‌పోర్టు (బి.ఆర్.టి.), మాస్ రాపిడ్ ట్రాన్స్‌పోర్టు సర్వీస్ (ఎం.ఆర్.టి.ఎస్.), లోకల్ రైళ్ళు.
- రద్దీ ఎక్కువ ఉన్నచోట ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, సబ్‌వేలు, ఎస్కలేటర్లు నిర్మాణం, ఆటోమేటిక్ ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ.

- ఆటోస్టాండ్, టాక్సీ స్టాండ్, మినీ లారీల పార్కింగ్‌ల ఏర్పాటు. రవాణా లారీలకు పార్కింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు.
- పేదలకు, కార్మికులకు ఒక రూపాయికే ఇడ్లీ, 5 రూపాయలకే భోజనం సరఫరా కొరకు "అన్న ఎన్‌టిఆర్" క్యాంటీన్‌లు ఏర్పాటు.
- వృద్ధులకు, అనాథలకు, రోగుల సహాయకుల కొరకు "నైట్ షెల్టర్ల నిర్మాణం". వృద్ధాశ్రమాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు కేటాయింపు
- మున్సిపల్, ప్రభుత్వ, ప్రైవేటు సేవలు "ఈ-సేవ" పరిధిలోకి తెచ్చి మెరుగైన సేవలు / సౌకర్యాలు అందిస్తాం.
- హిందూ, ముస్లిం, క్రిస్టియన్ శ్మశాన వాటికలకు సిమెంటురోడ్లు, నీటి సదుపాయం, కాంపౌండ్‌వాల్ నిర్మాణం ఏర్పాటు.
- మహిళల భద్రత కొరకు మహిళా డ్రైవర్లు నడిపే ఆటోలు, మహిళా డ్రైవర్లు నడిపే టాక్సీలు, ప్రత్యేక సిటీ బస్సులు.
- ప్రజా భద్రత కొరకు జనసాంద్రత గల మార్కెట్లు, షాపింగ్ కాంప్లెక్సులు, బస్‌స్టాండ్‌లు, రైల్వేస్టేషన్లలో సి.సి. కెమెరాలలో నిఘా వ్యవస్థ.
- సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం - ఆధునిక పట్టణాలు/నగరాలుగా తీర్చిదిద్దడం.
- మున్సిపల్ భూములను, ఆస్తులను పరిరక్షణ చేయడంతోపాటు మున్సిపల్ ఆదాయాభివృద్ధికి కృషిచేస్తాం.
- వ్యాపార కూడళ్ళలో మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడతాం.
- అనుమతిలేని నిర్మాణాలను వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా క్రమబద్ధీకరిస్తాం.
- భవన నిర్మాణ అనుమతులు 30 రోజుల్లో ఇప్పిస్తాం - అలా రాని పక్షంలో అనుమతులు వచ్చినట్లుగా భావించి పనులు మొదలుపెట్టుకోవచ్చు.
- నగర పాలనలో సుపరిపాలనను అన్ని విభాగాల్లో ప్రవేశపెడతాం.

## పంచాయతీరాజ్ సంస్థలు

**73వ రాజ్యాంగ సవరణను తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుంది - అందులో పేర్కొన్న 11వ షెడ్యూల్‌లోని పంచాయతీరాజ్‌కు చెందిన 29 అంశాలను మరియు 12వ షెడ్యూల్‌లోని మున్సిపాల్టీలకు చెందిన18 అంశాలను స్థానిక సంస్థలకు ఆచరణాత్మకంగా బదిలీ చేస్తుంది.**

స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు (సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ, జెడ్పీ ఛైర్మన్) బాధ్యతలకు అనుగుణంగా గౌరవప్రదమైన వేతనాలు, సౌకర్యాలు కల్పిస్తాం.

రాష్ట్రంలోని మైనర్ గ్రామ పంచాయతీలకు గతంలో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన విధంగానే విద్యుత్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది.

తలసరి ఆదాయ గ్రాంట్‌ను గ్రామ పంచాయతీలకు రూ. 4 నుంచి రూ. 15లకు, మండల పరిషత్‌లకు రూ. 8 నుంచి రూ. 20లకు, జిల్లా పరిషత్‌లకు తలసరి గ్రాంటును రూ. 4 నుంచి రూ. 10 లకు పెంచుతాం.

ఇసుక రేవులను తిరిగి పంచాయతీరాజ్ శాఖకే అప్పజెప్పి, ఇసుక కమిటీలలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు స్థానం కల్పించి, వచ్చే ఆదాయం దామాషా ప్రకారం గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు కేటాయిస్తాం.

కంకర, మొరం మొ॥ మైనర్ మినరల్ క్వారీలపై ఆదాయం కూడా స్థానిక సంస్థలకు పై దామాషాలోనే కేటాయిస్తాం.

వివిధ గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి కమిటీలలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలకు ప్రాతినిధ్యం కల్పిస్తాం.

పంచాయతీరాజ్ మరియు మున్సిపల్ ఉద్యోగుల సర్వీస్ కండిషన్లను మెరుగుపర్చి, న్యాయమైన డిమాండ్లను సానుకూలంగా పరిష్కరిస్తాం.

"పంచాయతీరాజ్ ఛాంబర్"ను పునరుద్ధరించి, ఒక కమిటీని నియమించి ఛాంబర్‌కు పూర్వ వైభవాన్ని కలుగజేస్తాం.

పంచాయితీ రాజ్ వ్యవస్థలో మూడంచెల వ్యవస్థను పునరుద్ధరించడం కోసం తెలుగుదేశం ప్రభుత్వం గతంలోనే శాసనసభలో ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదింపజేసింది. అయితే, పార్లమెంటులో ఆ తీర్మానానికి కాంగ్రెస్ నాయకత్వం అడ్డు తగిలింది. ఆ ప్రయత్నాలను తిరిగి కొనసాగించడం జరుగుతుంది.

రాజ్యాంగం ప్రకారం క్రమం తప్పకుండా పంచాయతీ సంస్థల ఎన్నికలు నిర్వహిస్తాం.

# త్రాగునీరు - డ్రైనేజీ - పరిశుభ్రత

ప్రతి ఇంటికి పరిశుభ్రమైన త్రాగునీటి సరఫరా చేసేందుకు "ఎన్.టి.ఆర్. సుజల" పథకాన్ని ఏర్పాటు చేస్తాం. ప్రతి వీధికి ఉచిత నీటి కుళాయి ఏర్పాటు చేస్తాం.

ప్రతి ఇంటికి రూ.2 కే 20 లీటర్ల మినరల్ వాటర్ కాన్ సరఫరా చేస్తాం.

నల్గొండ, మహబూబ్‌నగర్ మరియు ఇతర జిల్లాల్లో ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలకు ప్రత్యేక తాగునీటి సౌకర్యం కల్పించి ఫ్లోరోసిస్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం.

గ్రామీణ ప్రాంతాల డ్రైనేజ్ వ్యవస్థను పటిష్టపరచి, మురుగుకాల్వలు పరిశుభ్రపరిచే బాధ్యతలను గ్రామపంచాయతీల ద్వారా నిర్వహిస్తాం.

ప్రజలను చైతన్యపరచి గ్రామీణ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమాలను తిరిగి అమలుచేస్తాం.

ప్రతి యింటికి మంచినీరు-ప్రతి ఇంటికి మరుగు దొడ్డి లక్ష్యాన్ని పూర్తిచేస్తాం.

# పర్యావరణ పరిరక్షణ

పర్యావరణ పరిరక్షణ ద్వారానే ప్రజారోగ్యాన్ని కాపాడగలమని తెలుగుదేశం విశ్వసిస్తోంది. ఇందుకోసం పర్యావరణహిత చర్యలు చేపట్టేందుకు పలు చర్యలు తీసుకుంటుంది.

నదులు, సరస్సులు, చెరువులలో వ్యర్థ జలాలను కలుపకుండా చర్యలు తీసుకోవడం ద్వారా జలవనరులను పరిరక్షిస్తాం. ఇసుక అక్రమ తవ్వకాలను కట్టడి చేస్తాం.

ఇంకుడు గుంతలు, వాననీటి పరిరక్షణ తదితర కార్యక్రమాల ద్వారా భూగర్భ జలాలను పరిరక్షిస్తాం. తాగునీరు కలుషితం కాకుండా కాపాడి స్వచ్ఛమైన నీరు అందిస్తాం.

కాలుష్య ఉద్గారాలను విడుదల చేసే వాహనాలను నియంత్రిస్తాం. వాహనాలకు సీఎన్‌జీ, ఎల్‌పీజీ వినియోగాన్ని పెంచడం, సురక్షితమైన ఇంధనాన్ని వాడేలా చర్యలు తీసుకుంటాం.

కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను కట్టడి చేస్తాం.

బయో విధానాల ద్వారా పర్యావరణ హితంగా వ్యర్థ పదార్థాల నిర్వహణను చేపడతాం.

"పచ్చదనం- పరిశుభ్రత" కార్యక్రమం ద్వారా మొక్కల పెంపకం, పారిశుధ్య నిర్వహణ తదితర పనులను చేస్తాం. మొక్కల పెంపకాన్ని ఉపాధి హామీకి అనుసంధానం చేస్తాం.

చెట్లను కాపాడడం, అటవీ పరిరక్షణ మొదలైన చర్యలు తీసుకుంటాం.

ప్లాస్టిక్ బ్యాగులు వినియోగంపై నిషేధం విధిస్తాం.

భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థను ఏర్పాటు చేస్తాం.



# పేదరిక నిర్మూలన - స్వయం సహాయక సంఘాలు - జన్మభూమి

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో స్థానిక సంస్థలను, స్వయం సహాయక బృందాలను బలోపేతం చేశాం. ప్రజల భాగస్వామంతో పేదరిక నిర్మూలన, మహిళా సాధికారిత, అడవుల సంరక్షణ, అభివృద్ధి, నీటి వనరుల యాజమాన్యం, వాటర్ షెడ్ అభివృద్ధి, యువత స్వయం ఉపాధి, పాఠశాల విద్య మొదలైన అంశాలలో ప్రజల భాగస్వామ్యాన్ని అభివృద్ధికి అలంబనగా స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేసి, ప్రోత్సహించి ఆయా రంగాలలో మేలైన ఫలితాలను సాధించాం. ఆ దిశలో ఏర్పాటైన డ్వాక్రా సంఘాలు, సాగునీటి సంఘాలు, వాటర్ షెడ్ కమిటీలు, వనసంరక్షణ సమితులు, పాఠశాల కమిటీలు, మొదలైన సామాజిక సంస్థలను ఏర్పాటు చేసి గ్రామీణాభివృద్ధిని పటిష్ట పరిచి గ్రామ పంచాయతీలకు అనుబంధంగా అభివృద్ధి చేశాం. దీని ఫలితంగా ఆంధ్రప్రదేశ్ దేశంలోనే స్వయం సహాయ బృందాల వ్యవస్థకు ఒక ఆదర్శ రాష్ట్రంగా పేరు తెచ్చుకున్నది. పేదరిక నిర్మూలన కార్యక్రమాలను అమలులో పరిపాలనలో పారదర్శకతను ప్రోత్సహించడంలో ఈ స్వయంసహాయక బృందాలు కృషి చేశాయి. కానీ, పదేళ్ల కాంగ్రెస్ పాలనలో ఈ క్షేత్ర స్థాయి స్వయం సహాయ బృందాలను నిర్లక్ష్యం చేసి కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలకు, ప్రభుత్వ కార్యక్రమాల అమలు బాధ్యతలను అప్పజెప్పి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే స్వయం సహాయక బృందాల వ్యవస్థను పునరుద్ధరించి పటిష్టపరిచి ప్రభుత్వ ధనాన్ని పేదలకు నేరుగా అందే విధంగా కృషి చేస్తుంది.

- ✦ రాష్ట్రంలో ప్రస్తుతం అమల్లో ఉన్న పేదరిక నిర్మూలన కార్యక్రమాలన్నింటిని సమగ్రంగా పరిశీలించి వాటి మెరుగుదలకు ప్రయత్నం చేస్తాం.
- ✦ వచ్చే ఐదేళ్లలో ప్రతి కుటుంబానికి కనీసం సంవత్సరానికి రూ.లక్ష ఆదాయం కల్పించే పథకాలు ప్రవేశ పెడతాం.
- ✦ కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే పేదరిక నిర్మూలన కార్యక్రమాలను సద్వినియోగ పరిచి పేదరికాన్ని రాబోయే ఐదేళ్లలో 10% కి తగ్గిస్తాం.
- ✦ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని, జాతీయ వాటర్ షెడ్ అభివృద్ధి పథకాలను సమన్వయం చేస్తూ పేద కుటుంబాలకు శాశ్వత ఆదాయం వచ్చే పనులను చేపడుతాం.
- ✦ చిన్న నీటి సౌకర్యాలు, బావులు/బోరుబావులు, పండ్ల తోటలు, పట్టు పరిశ్రమ, చేపల చెరువులు, పాడి పరిశ్రమ, గొర్రెల పెంపకం మొదలైన వ్యవసాయ అనుబంధ వృత్తులను గ్రామీణ ప్రాంతాలలో ప్రోత్సహించి పేదలకు శాశ్వత ఆదాయ వనరులను కల్పిస్తాం.
- ✦ శారీరక శ్రమను తగ్గిస్తూ ఉత్పాదకతను పెంపొందించే విధంగా వృత్తి నైపుణ్యాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని పేదలకు అందించి ఆధునిక పరికరాలను అందిస్తాం.
- ✦ గ్రామీణ మహిళల్లో వివిధ వస్తువుల తయారీలో శిక్షణ ద్వారా నైపుణ్యాన్ని పెంపొందించి మైక్రో ఎంటర్ ప్రైజెస్ (చిరు పరిశ్రమలు- వ్యాపారం) ను ఏర్పాటు చేస్తాం.
- ✦ హైస్కూల్ చదువులు మానివేసిన యువతీ, యువకులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి గ్రామీణ, పట్టణ సేవారంగానికి ఉపయోగపడే నైపుణ్యాలను అందిస్తాం.
- ✦ మహిళా సంఘాలు (డ్వాక్రా సంఘాలు) ఉత్పత్తి చేసే వస్తువులకు, గ్రామీణ పేదలు ఉత్పత్తి చేసే వస్తువులకు మండల స్థాయిలోనూ, గ్రోత్ సెంటర్స్‌లోను మార్కెటింగ్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేసి మార్కెటింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తాం.
- ✦ రైతుకూలీలకు ఆధునిక వ్యవసాయ పరికరాల్లో శిక్షణ ఇప్పించి ఆ పరికరాలను పేదలకు అందిస్తాం.
- ✦ 60సంవత్సరాలు దాటిన వ్యవసాయ కూలీలందరికీ పెన్షన్ సౌకర్యం కల్పిస్తాం.
- ✦ వ్యవసాయ రంగంలో పనిచేసే రైతు కూలీలకు ప్రమాద బీమా సౌకర్యాన్ని ఉచితంగా కల్పిస్తాం.
- ✦ కౌలు రైతులకు రక్షణ కల్పించి అన్ని రకాల సహాయం చేస్తాం. పంట బీమా సౌకర్యం కల్పిస్తాం.
- ✦ స్వయం ఉపాధికి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేస్తాం. సీయంఈవై పథకాన్ని పునరుద్ధరించి యువతీ, యువకుల స్వయం ఉపాధికి పెద్దపీట వేస్తాం.
- ✦ ప్రతి మండల/మేజర్ పంచాయితీ కేంద్రాల్లో కామన్ ఫెసిలిటీస్ సెంటర్లు స్థాపించి ట్రైనింగ్, ప్రొడక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తాం.
- ✦ అనాథలు, వీధి బాలురు/బాలికలు, యాచకుల సంక్షేమం కొరకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి వారి సంరక్షణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తాం.
- ✦ పట్టణ ప్రాంత పేదరిక నిర్మూలనకు అన్ని పట్టణాలలో, నగరాల్లో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసి పేదరిక నిర్మూలన కార్యక్రమాలకు ప్రత్యేక నిధిని కేటాయిస్తాం.

# పర్యాటక, సాంస్కృతిక రంగాల అభివృద్ధి

**ఉపాధిని సృష్టించేందుకు ప్రభుత్వ ఆదాయం పెంచేందుకు పర్యాటక రంగానికి గొప్ప అవకాశం కలదు.**

మన రాష్ట్రంలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలు, కృష్ణా గోదావరి నదులు, వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు, వైవిధ్యం కలిగిన అడవులు, హైదరాబాద్, వరంగల్ లాంటి చారిత్రాత్మక స్థలాలు, పర్యాటక రంగానికి అనువుగా ఉన్నాయి.

ఈ ప్రాంతాలను సంరక్షణ చేస్తూ పర్యాటకులకు అవసరమైన వసతి, రవాణా, గైడ్స్ సౌకర్యాలు మెరుగు పరిచి రాష్ట్రంలో ఆర్థిక ప్రగతిని, ఉపాధి అవకాశాలను సాధించేందుకు తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుంది. ప్రైవేటు రంగం భాగస్వామ్యంతో యువతకు ఉపాధి కల్పించే దిశగా పర్యాటక రంగాన్ని తెలుగుదేశం పార్టీ వినియోగిస్తుంది. భద్రాచలం, వేములవాడ, మేడారం, యాదగిరిగుట్ట, ఏడుపాయలు, బాసర, ఆలంపూర్, ధర్మపురి, కొండగట్టు, కోటిలింగాల, కొత్తకొండ వీరభద్రస్వామి, కొమరెల్లి, ఐనవోలు, కీసర, ఉమామహేశ్వరం తదితర పుణ్య క్షేత్రాలను ఆధ్యాత్మికంగా, పర్యాటక పరంగా అభివృద్ధి చేస్తాం. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చి విశిష్టతను కాపాడుతాం. జహంగీర్ పీర్ దర్గా, జాన్‌పహాడ్ దర్గా ప్రాంతాలతో పాటు అన్ని జిల్లాల్లో ఉన్న ప్రార్థనా మందిరాలకు రవాణ, వసతి సౌకర్యాలు మెరుగుపరుస్తాం. ఆదిలాబాద్ అడవులు, కుంతాల జలపాతం, వరంగల్‌లోని కాకతీయుల కాలం నాటి కట్టడాలు, 1000 స్థంభాల మండపం, రామప్ప సరస్సు, నల్లమల తదితర పర్యాటక స్థలాలను అభివృద్ధి పరుస్తాం. హైదరాబాద్ ముత్యాలు, గోల్కొండ, సాలార్జంగ్ మ్యూజియం, చార్మినార్ గాజులు, ఫిలిగ్రీ వస్తువులు, నిర్మల్ పెయింటింగ్స్, పెంబర్తి ఇత్తడి వస్తువుల తయారీని, నిజామీ వంటకాలు మొదలైన వాటికి ప్రాముఖ్యత కల్పిస్తాం.

తెలంగాణ వారసత్వాన్ని తెలిపే బౌద్ధమత కేంద్రం ధూళికట్ట మొదలైన ప్రాంతాలలో వసతి సౌకర్యాలు కల్పించి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తాం. దేవరకొండ, భువనగిరి, రాచకొండ, ఖిల్లా వరంగల్, పానగల్, వనపర్తి ప్యాలెస్ మొదలైన ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతాం. మహబూబ్‌నగర్ జిల్లాలోని పిల్లలమర్రి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం.

బౌద్ధ క్షేత్రాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక -ప్రతి జిల్లాలోనూ సంగీత, నృత్య, నాటక కళాశాలల ఏర్పాటు.

# తెలుగు భాష - సంస్కృతుల రక్షణ

- ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు తెలుగు తప్పనిసరి చేస్తాం..
- తెలుగు-ఉర్దూ భాషలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం - ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించడం - ప్రభుత్వ పాలనా వ్యవహారాలన్ని సాధ్యమైనంత వరకు తెలుగులోనే కొనసాగిస్తాం.
- తెలంగాణా సాంస్కృతిక విశ్వవిద్యాలయం ఏర్పాటుచేస్తాం.. సంగీతంకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేస్తాం.
- సంస్కృత, తెలుగు పండితుల శిక్షణ కళాశాలలను పునరుద్ధరిస్తాం.
- తెలుగు భాషా పీఠం ఏర్పాటు చేస్తాం. అవసరమైన సాంకేతికతతో తెలుగు విద్యార్థులను ప్రోత్సహిస్తాం.
- జిల్లాల వారీగా మాండలిక పదకోశాలను తయారుచేస్తాం. ప్రాచీన సాహిత్యాన్ని.. తాళపత్ర గ్రంథాలను డిజిటైజేషన్ చేస్తాం.
- పూర్వ కవులు - కళాకారులు, తెలుగు ప్రముఖులతో తెలుగు ఉద్యానవనాలు/పార్కులు/ సాహిత్య ఉద్యానవనాలు/పార్కులు ఏర్పాటు చేస్తాం.
- తెలంగాణా ప్రాచీన గ్రంధాలు, సాయుధ పోరాటాలు.. ముఖ్య సాహిత్య ఉద్యమ గ్రంధాలను అన్ని గ్రంథాలయాలలో అందుబాటులో ఉంచడం.
- సమ్మక్క-సారక్క జాతరను తెలంగాణ రాష్ట్ర జాతరగా ప్రకటిస్తాం. బతుకమ్మ బోనాలు పండుగలను తెలంగాణ రాష్ట్ర పండుగలా ప్రకటిస్తాం.
- తెలంగాణాలోని కళలు, పౌరాణిక నాటకాలు, ఒగ్గు కథలు, హరికథలు, చిందుకథలు, జానపద, తందాన పాటలు, వాగ్గేయకారులను ప్రోత్సహిస్తూ రాయితీలు కల్పిస్తాం..
- అర్హులైన కవులు, కళాకారులను గౌరవిస్తాం. నెలకు రూ. 5,116/- గౌరవవేతనం ద్వారా ఇస్తాం.
- తెలంగాణ సాహితీ ప్రక్రియను ప్రోత్సహించడానికి కవులకు, రచయితలకు పుస్తక ముద్రణ నిమిత్తం సహాయం చేస్తాం..
- అధికార భాషా సంఘం, సాంస్కృతిక మండలికి కవులు/ కళాకారులు, -సాహితీ వేత్తలనే నియమిస్తాం.
- తెలుగు భాషా సేవకులను ప్రతి సంవత్సరం ఉగాదినాడు సత్కరిస్తాం.
- గిరిజన భాష లిపి ఏర్పాటు - సాహిత్యం ప్రోత్సాహం - ప్రాంతాలవారీగా మాండలిక పదకోశాలను తయారుచేస్తాం.
- ప్రభుత్వ ఉద్యోగులు సాహిత్య కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం కల్పిస్తాం. తెలంగాణా నాగరికత సంస్కృతి సంప్రదాయాలు డిజిటైజేషన్ కంప్యూటరీకరణ చేయడం.
- తెలుగును రెండవ జాతీయభాషగా గుర్తించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తాం.

# జాతీయ, అంతర్జాతీయ విధానం

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి జాతీయ, అంతర్జాతీయ దృక్పథంతో వ్యవహరిస్తూ వస్తోంది. విస్తరిస్తున్న ప్రపంచ ఆర్థికీకరణ నేపథ్యంలో పలు రాష్ట్రాలు అంతర్జాతీయ సంబంధాలు, పరిణామాలపై దృష్టిని కేంద్రీకరించి పెట్టుబడుల కోసం నేరుగా దౌత్యాన్ని నడుపుతున్నాయి.

తెలుగుదేశం పార్టీ భారతదేశ విదేశాంగ విధానం స్వేచ్ఛాయుత పునాదులపై నిలబడి దేశ ప్రయోజనాల పరిరక్షణకు అనుగుణంగా ఉండాలని అభిలషిస్తోంది. భారతదేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను లౌకిక తత్వాన్ని రక్షించే విధంగా ఉండాలని కోరుకుంటున్నది.

తెలుగుదేశంపార్టీ భారత రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తిని గౌరవిస్తూ, రాష్ట్రాలకు మెరుగైన ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించాలని భావిస్తున్నది. కాలానుగుణంగా అవసరమైన న్యాయ వ్యవస్థల సంస్కరణలు, ఎన్నికల సంస్కరణలు, పరిపాలనా సంస్కరణలు వేగవంతంగా జరగాలని కోరుకుంటున్నది. ఆర్థిక సంస్కరణలు పేదల మధ్య- ధనికుల మధ్య ఆర్థిక తారతమ్యాన్ని తగ్గించే దిశగా, జాతి సంపదలో అందరికీ సమాన అవకాశాలు కలిగే విధంగా పేదరిక నిర్మూలన ప్రధాన లక్ష్యంగా ఉండాలని కోరుతున్నది.

కేంద్రంలో యుపీఏ ప్రభుత్వ హయాంలో పలు సందర్భాల్లో విదేశాంగ విధానంపై రాజీపడడం దురదృష్టకరం. యుపీఏ ప్రభుత్వం వ్యవహరించిన తీరు అభ్యంతరకరంగా ఉంది.

సరిహద్దులో పాకిస్థాన్ ఆర్మీకి చెందిన ముష్కరులు భారత సైనికుల తలలు నరికి తీసుకెళ్ళినప్పటికీ చలనం లేని కాంగ్రెస్ విదేశాంగ విధానం మన దౌర్భాగ్యం.

చైనా సరిహద్దుల్లో భారత భూభాగాన్ని ఆక్రమించుకున్నప్పటికి చైనా ఆక్రమణలను నిలువరించడంలో దౌత్యపరంగా భారత ప్రభుత్వం దారుణంగా విఫలం చెందింది.

శ్రీలంక, భూటాన్ లాంటి దేశాలతో సంబంధాలు కూడా సరైన పద్ధతిలో నిర్వహించడం లేదు. అమెరికా భారత సంబంధాలు కూడా ఆచరణాత్మకంగా, ఆదర్శవంతంగా లేవు. మొత్తం మీద యుపిఏ ప్రభుత్వం విదేశాంగ విధానంలో ఘోరంగా విఫలమైంది.

భారతదేశం ప్రపంచంలోని అన్ని దేశాలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని తెలుగుదేశం పార్టీ అభిలషిస్తోంది. అయితే, పొరుగు దేశాలతో మన సంబంధాలు ఇటీవలి కాలంలో క్షీణించడం ఆందోళనకరం.

సౌదీ, గల్ఫ్ మరియు ఇతర దేశాలకు ఉపాధి నిమిత్తం వెళ్ళిన తెలుగువారి రక్షణకు, సంక్షేమానికి తగిన చర్యలు తీసుకుంటాం.

కోట్లాది మంది ప్రవాస తెలుగు ప్రజల ప్రయోజనాలను తెలుగుదేశం పార్టీ సంరక్షిస్తుంది. ప్రవాసాంధ్రుల ద్వారా జన్మభూమి అభివృద్ధికి ఆర్థిక, వైజ్ఞానిక తోడ్పాటును ఆకాంక్షిస్తున్నది.

తెలుగుదేశం పార్టీ భారత దేశ విదేశాంగ విధానం యొక్క స్వతంత్రత, సార్వభౌమత్వాలను కాపాడడానికి అవసరమైనప్పుడల్లా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తుంది.






ప్రచురణకర్త : అరవింద్ కుమార్ గౌడ్, తెలుగుదేశం పార్టీ, హైదరాబాద్. ముద్రణ : కళాజ్యోతి ప్రాసెస్ ప్రై లి., హైదరాబాద్. ప్రతులు : 5,000

/TDP.Official /NCBN